సూర్య
నేటి దినపత్రిక
కర్నూలు | నంద్యాల
శుక్రవారం | 13 అక్టోబర్ 2023 పేజీలు 8


దసరా శరన్నవరాత్రుల

# ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ


మహానంది క్షేత్రంలో దసరా ఆహ్వానం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలో ఈ నెల 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు జరిగే దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల ఆహ్వాన పత్రికలను అధికారులు ఆవిష్కరించారు. గురువారం సాయంత్రం ఆలయంలోని అలంకార మండపంలో వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మల వేదమంత్రాలతో ప్రధాన అర్చకులు అర్జున్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు జనార్ధన్ శర్మలు ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మెన్ కొమ్మ మహేశ్వరరెడ్డిలచే ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆహ్వాన పత్రికలను మిగతా 2లో



## శ్రీగిరిపై ఈనెల 15 నుండి 24 వరకు

# దసరా మహోత్సవాలు

- అందరి సహకారంతో దసరా మహోత్సవాల ఏర్పాట్లు
- సామాన్య భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం
- 23న రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాల సమర్పణ
- శ్రీశైలం దేవస్థానం ఈవో డి.పెద్దిరాజు


శ్రీశైలం ఆలయం

**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** ద్వాదశ జ్యోతిర్లింగం,అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన శ్రీశైలం మహాక్షేత్రంలో ఈనెల 15వ తేదీ నుండి 24వ తేదీ వరకు దసరా మహెూత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో డి.పెద్దిరాజు తెలిపారు. గురువారం పరిపాలన భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈవో మాట్లాడుతూ అందరి సహకారంతో దసరా మిగతా 2లో

సొంతింటి కల

# సాకారమైన వేళ


ముఖద్వారాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

- ఓర్వకల్లు జగనన్న లేఅవుట్ కాలనీని వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం జగన్
- కాలనీని ప్రారంభించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో సొంతిళ్లు లేకుండా ఏ ఒక్కరూ ఉండకూడదనే ఉద్దేశ్యంతో సీఎం వైఎస్‌జగన్ నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్ జగనన్న కాలనీని మొదటి విడత రాష్ట్రంగా వర్చువల్‌గా సీఎం జగన్ ప్రారంభించారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు సమీపంలో జగనన్న కాలనీని కూడా ప్రారంభించారు. ఈ కాలనీలో మొత్తం 260గృహాలకు గాను ఇప్పటి వరకు 72పూర్తయ్యాయి. 185గృహాలు వేర్వేరు దశల్లో ఉండగా, మూడు గృహనిర్మాణాలు ప్రారంభం కాలేదు. ఈ కాలనీలో రూ. 40. 50లక్షలతో నీటి వసతి, రూ. 46లక్షలతో అంతర్గత రోడ్లు, రూ. 40లక్షలతో విద్యుత్ సౌకర్యం కల్పించారు. అలాగే రూ. 7. 50లక్షలు వెచ్చించి వైఎస్సార్ జగనన్న కాలనీ ముఖద్వారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.సృజన, కర్నూలు ఎంపీ సంజీవకుమార్, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూధన్, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ వైఎస్.జగన్ పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ 31లక్షల ఇళ్ల స్థలాలను మంజూరు చేసి ఓర్వకల్లులో అక్కాచెల్లెమ్మలు నిర్మించుకున్న గృహాలను వారికి ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఇందిరమ్మ గృహాలు ఇచ్చారని, అదే ఆయన కుమారుడు వైఎస్‌జగన్ జగనన్న కాలనీలను గ్రామాలుగా తీర్చిదిద్దుతున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మార్కెట్‌యార్డు చైర్మన్ మిగతా 2లో


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ జి.సృజన

ప్రత్యేకంగా

# బడ్జెట్ కేటాయించాలేమో..?

- గ్రామ సచివాలయం అనే పేరు రాయడానికి డబ్బుల్లేవ్...
- సచివాలయ హాజరు రిజిస్టర్‌లో పంచాయతీ కార్యదర్శి, వీఆర్‌ఓల పేర్లు మాయం..!
- 8 మంది సచివాలయ సిబ్బందిలో కేవలం ముగ్గురే హాజరు
- సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యపు విధులపై గ్రామస్తుల ఆగ్రహం
- కొట్టొచ్చినట్టు కనిపిస్తున్న మండల, జిల్లాస్థాయి అధికారుల పర్యవేక్షణ లోపం..
- బూరుగల గ్రామ సచివాలయ దుస్థితిని పట్టించుకునేదెవరు..?


పేరు లేని బూరుగుల గ్రామ సచివాలయం

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** ప్రజలు, రైతులు సుదూర ప్రాంతంలో ఉన్న మండల కేంద్రాలకు వెళ్ళి వారి పనులు చేయించుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారన్న ముఖ్య ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ, వార్డు సచివాలయాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేశారన్న సంగతి ప్రతి ఒక్కరికీ తెలిసిన విషయమే. ఈ గ్రామ, వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసి ప్రజలు, రైతులు మిగతా 2లో

# పత్తిపంట 'పశువుల' పాలు

- అన్నదాతకు అపార నష్టం
- తెగుళ్లు అనావృష్టితో ఆందోళన

7లో


పశువులు, గొర్రెలు మేతగా పత్తిపంట

శ్రీశైలం డ్యాం బ్యాక్ వాటర్ ద్వారా

# 26,993 క్యూసెక్కుల నీరు విడుదల

- 850.10 అడుగులకు చేరిన నీటిమట్టం
- భూగర్భ విద్యుత్ కేంద్రంలో 24 గంటల కాలంలో 9.577మి.యూ విద్యుత్ ఉత్పత్తి

2లో



సూర్య



శ్రీగిరిపై ఈనెల 15 నుండి 24 వరకు

# దసరా మహోత్సవాలు



(మొదటిపేజీ తరువాయి)

మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ముఖ్యంగా సామాన్య భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.శ్రీ స్వామి,అమ్మవార్ల అలంకారాలు, వాహన సేవలు అన్ని శాస్త్రోక్తంగా, సాంప్రదాయ బద్ధంగా భక్తుల రద్దీకి అనుగుణంగా సమయపాలనతో నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు,ఉభయ దేవాలయాలను విద్యుత్ కాంతులతో అలంకరిస్తున్నట్లు, వైభవంగా ఉత్సాహాల నిర్వహణ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులు ఉత్సవాలను వీక్షించేందుకు ఎల్ఈడి స్క్రీన్లు వంటివి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. స్వామివారి అభిషేకం, అమ్మవారికి నిర్వహించుకునే కుంకుమార్చన,



సమావేశంలో మాట్లాడుతున్న ఈవో పెద్దిరాజు

నిత్యకళ్యాణం వంటి పూజాలను మినహా అన్ని ఆర్జిత సేవలను సామాన్య భక్తుల రద్దీ దృష్ట్యా తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు ఈవో పేర్కొన్నారు.భక్తులందరికీ ప్రశాంత వాతావరణంలో స్వామి అమ్మవార్ల దర్శన భాగ్యం కలిగేలా తగు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో శ్రీశైల ప్రభ సంపాదకులు డాక్టర్ సి.అనిల్ కుమార్ వున్నారు.

**అలంకారలు,వాహన సేవలు**

శ్రీశేల క్షేత్రంలో దసరా మహోత్సవాల భాగంగా 15న అమ్మవారికి శైలపుత్రి అలంకారం, స్వామిఅమ్మవార్లకు బృంగి వాహన సేవ,16న బ్రహ్మచారిని,అలంకారం మయూర వాహన సేవ,17న చంద్రఘంట అలంకారం రావణ వాహన సేవ,18న కూష్మాండ దుర్గ అలంకారం,కైలాస వాహన సేవ,19న స్కంద మాత అలంకారం శేష వాహన సేవ,20న కాత్యాయని అలంకారం,హంస వాహన సేవ,21న కాలరాత్రి అలంకారం గజ వాహన సేవ,22న మహా గౌరీ అలంకారం,నంది వాహన సేవ,23న సిద్దిదాయిని అలంకారం,అశ్వ వాహన సేవ,రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాల సమర్పణ, 24న భ్రమరాంబ దేవి నిజరూపాలంకరణ,నంది వాహన సేవ,తెప్పోత్సవం వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

# సొంతింటి కల సాకారమైన వేళ

(మొదటిపేజీ తరువాయి)



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటీసీ రంగనాథ్‌గౌడ్, ఎంపీపీ తిప్పన్న, హౌసింగ్ పీడీ సిద్ధలింగమూర్తి, జడ్పీ సీఈవో నాసరరెడ్డి, తహసీల్దార్ శివప్రసాద్‌రెడ్డి, ఎంపీడీవో శివనాగప్రసాద్, హౌసింగ్ ఏఈ రామయ్య, కర్నూలు రూరల్ సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎస్ఐ రాజారెడ్డి, వైసీపీ మండల ప్రెసిడెంట్ శ్రీరెడ్డి చెన్నారెడ్డి, వైస్ ఎంపీపీ పద్మనాభరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ లోటరీబాష, వివిధ శాఖల అధికారులు, వైసీపీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

శ్రీశైలం డ్యాం బ్యాక్ వాటర్ ద్వారా

# 26,993 క్యూసెక్కుల నీరు విడుదల

**శ్రీశైలం,మేజర్‌న్యూస్:** శ్రీశైలం డ్యాం బ్యాక్ వాటర్ ద్వారా దిగువ ప్రాంతాలకు 26,993 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కు 3,500 క్యూసెక్కులు,మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 2,231 క్యూసెక్కులు, హంద్రీనీవా సుజల స్రవంతికి 1,590 క్యూసెక్కులు,ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తికి 19,480 క్యూసెక్కుల నీటిని వినియోగించుకున్నారు. బుధవారం ఉదయం నుండి గురువారం ఉదయం 6 గంటల వరకు 9.577 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేసి విద్యుత్ ఉత్పత్తి అనంతరం వినియోగించుకున్న నీటిని నాగార్జునసాగర్కు విడుదల చేశారు.గురువారం సాయంత్రం సమయానికి జలాశయం నీటిమట్టం 850.10 అడుగులుగా నీటి నిల్వ సామర్థ్యం 80.1728 టీఎంసీలుగా నమోదయింది.

# శ్రీశైల మల్లన్న హుండీ ఆదాయం లెక్కింపు

**-రూ.3,17,50,290 నగదు, బంగారం, వెండి, పలు దేశాల విదేశీ కరెన్సీ లభ్యం**

**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల హుండీల ఆదాయాన్ని గురువారం లెక్కించారు.గత 28 రోజులుగా భక్తులు సమర్పించిన కానుకల్లో రూ.3,17,50,290 నగదు తోపాటు 187 గ్రాముల 300 మిల్లీగ్రాముల బంగారు,6 కేజీల 340 గ్రాముల వెండి లభించాయి.అలాగే యుఎస్ఏ డాలర్లు 243,యూఏఈ దిర్హమ్స్ 15,ఆస్ట్రేలియా డాలర్లు 450, కెనడా డాలర్లు 40,సింగపూర్ డాలర్లు 6,యూరోస్ 5 మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టినట్లు ఈవో డి. పెద్దిరాజు తెలిపారు.ఈ హుండీల లెక్కింపులో



హుండీ లెక్కింపును పర్యవేక్షిస్తున్న ఈవో పెద్దిరాజు

అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది,శివ సేవకులు పాల్గొన్నారు.

# దసరా శరన్నవరాత్రుల ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ



నందీశ్వరునికి ప్రదోషకాల పూజలను నిర్వహిస్తున్న దృశ్యం



పత్రికలను ఆవిష్కరిస్తున్న అధికారులు

(మొదటిపేజీ తరువాయి)

ఆవిష్కరించారు. అలాగే ఆలయంలో నూతనంగా ప్రవేశ పెట్టిన నందీశ్వరాభిషేకం, నందీశ్వర పీఠార్చన, ప్రదోష పూజలను ప్రారంభించారు. నందీశ్వరునికి విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులు వేలాదిగా తరలి వచ్చి స్వామి, అమ్మవార్లను దర్శించుకోవాలన్నారు. ప్రతి నిత్యం అమ్మవారికి వాహన సేవలను నిర్వహిస్తున్నామన్నారు. చండీ, రుద్ర హోమాలతోపాటు సహస్ర దీపాలంకరణ సేవలు జరుగుతాయన్నారు. గ్రామోత్సవాన్ని విశేషంగా నిర్వహిస్తున్నామన్నారు. సాయంత్రం సమయంలో సామూహిక శ్రీచక్ర కుంకుమార్చన పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలలో ధర్మకర్తలు బండి హేమలత, వెంకటేశ్వర్లు, గంగిశెట్టి మల్లిఖార్జునరావు, రామ తులశమ్మ, ఆలయ పర్యవేక్షకులు వెంకటేశ్వర్లు, ఇన్‌స్పెక్టర్లు చంద్రశేఖర్‌రెడ్డి, నాగ భూషణం తదితరులు పాల్గొన్నారు.

(మొదటిపేజీ తరువాయి)

ఎవ్వరు కూడా దూర ప్రాంతాలకు వెళ్ళకుండా, వారి సొంత గ్రామంలోనే రెవెన్యూ తదితర ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవడానికి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. ఒక్క సచివాలయాలనే కాడు, రైతుభరోసాకేంద్రాలను, మినీ ఆరోగ్య హెల్త్‌క్లీనిక్‌లను కూడా ఏర్పాటు చేస్తుంది వైయస్ఆర్ ప్రభుత్వం. అంటే ఇక ప్రజలు ఎవ్వరు కూడా మండల కేంద్రానికి వెళ్ళి వారి సమస్యలను అధికారులకు విన్నవించుకొని, వారు అందుబాటులో లేకపోతే మరుసటి రోజు వచ్చి వారి పనులు చేసుకోవడంతో వ్యయప్రాయాసాలకు గురికావడంతోపాటు కొంత డబ్బు ఖర్చుతోపాటు, సమయం కూడా వృధా అవుతుంది. వీటన్నింటికి చెక్ పెట్టేందుకే సిఎం జగన్ గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసిన సంగతీ మనందరికీ తెలియందికాదు.

కాని కొందరి సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది వారి విధుల పట్ల నిర్వహిస్తున్న నిర్లక్ష్యానికి, అలసత్వానికి సచివాలయాలు పరాకాష్టగా దర్శనమిస్తున్నాయి. వేలకువేలు నెలనెల జీతాలు తీసుకుంటూ, వారి ఇష్టానుసారంగా గ్రామ, వార్డు సచివాలయాలకు వస్తూ, ప్రజల సమస్యలను అస్సలు బేఖాతరు చేస్తూ, ఉన్నతాధికారుల ఆదేశాలు,

# ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాలేమో..?

ముఖ్యమంత్రి ఆశయాలు ఏమాత్రం తమకు సంబంధంలేదన్నట్టు ఇష్టానుసారంగా సచివాలయాలకు వస్తున్న వైనం నంద్యాల జిల్లా, డోన్ నియోజకవర్గం, ప్యాపిలి మండల పరిధిలోని బూరుగుల గ్రామ సచివాలయ సిబ్బంది తీరు బూరుగల గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్నచందంగా తయారైందనే చెప్పాలి. మీరో విశేషం ఏమిటంటే గ్రామంలోని సచివాలయానికి కనీసం గ్రామ సచివాలయం అని బోర్డుకూడా లేకపోవడం, సచివాలయం గోడకు కాస్త పెయింటింగ్ ద్వారానైనా పేరు రాయలేకపోవడం చూస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా సచివాలయంకు పేరు వ్రాసేందుకు అసెంబ్లీలో బడ్జెట్ కేటాయించాలేమో, నిధులు లేనట్టున్నాయి పాపం అనే స్థితికి బూరుగుల సచివాలయ ఉండిపోయింది.




సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యాని చూపించే హజరు రిజిస్టర్, రిజిస్టర్లో పంచాయితీ కార్యదర్శి, విఆర్‌ఓల పేర్లు కనిపించని వైనం

ఇదిఇలా ఉంటే ప్రతిరోజు సచివాలయ ఉద్యోగులు, వారి సిబ్బంది సచివాలయంకు వచ్చిన సమయంలో సంతకాలు చేయాల్సిన రిజిస్టర్ నందు ఏకంగా గ్రామ పంచాయితీ కార్యదర్శి, గ్రామ గ్రామ రెవెన్యూ అధికారి(విఆర్‌ఓ)ల పేర్లు కనిపించకపోవడం మరీ దారుణమనే చెప్పాలి. అయితే రిజిస్టర్‌లో ఉన్న కాస్త సిబ్బందికి సంబందించిన సంతకాలైనా సక్రమంగా ఉన్నాయంటే అది కూడా లేదు. ఎప్పుడో మూడు, నాలుగురోజుల క్రితం సచివాలయానికి వచ్చినట్లు సంతకం చేస్తే, ఇంకెప్పుడో సచివాలయంకు వచ్చిన సమయంలో సంతకాలు చేయొచ్చని అనుకున్నారేమో రిజిస్టర్ నందు అంత ఖాళీగా అలా ఉంచేశారు. అస్సలు పంచాయితీ కార్యదర్శి గ్రామానికి వస్తున్నారా అని సచివాలయంలో ఉన్న ఆ కాస్త సిబ్బందిని అడిగితే మాత్రం అస్సలు మాకు పంచాయితీ కార్యదర్శి సంగతే తెలీదు అనే సమాధానం రావడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. అయితే సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం మరీ దగ్గరగా చూడాలంటే ఒకసారి మండల స్థాయి అధికారులు గాని, జిల్లా స్థాయి అధికారులు గాని బూరుగుల హజరు వేసుకునే రిజిస్టర్‌ను చూస్తే ఇట్టే అర్థమౌతుంది. కాని ఇటు మండల అధికారులు, అటు జిల్లా స్థాయి అధికారులు ఇలాంటి నిర్లక్ష్యపు నీడలో కొట్టుమిట్టాడుతున్న సచివాలయాల వైపు కన్నెత్తి చూడటం గాని, వాటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం గాని చేయకపోవడం అలసత్వపు ధోరణి ఎక్కడి నుండి ఉందో ప్రజలకు టక్కున అర్థమౌతుంది.

ముఖ్యమంత్రి ఆశయాలు, ప్రజలు, రైతుల సమస్యలు ఇక ఎవ్వరు పట్టించుకుంటారో అంటూ బూరగుల గ్రామస్తులు తమ గోడును గురువారం మేజర్‌న్యూస్‌తో విన్నవించుకున్నారు.

# ప్రజా ఆరోగ్యమే ముఖ్యమంత్రి ధ్యేయం.. ఎమ్మెల్యే గంగుల




జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంగుల నాని

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్యం భద్రత కోసం నిత్యం పరితపిస్తూ గ్రామాలలో ఇంటి వద్దకే మెరుగైన వైద్యం అందించేందుకు ప్రజలకు ఆరోగ్యంగా ఉంచేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం మని ఆళ్లగడ్డ శాసన సభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి సర్పంచ్ సర్పంచ్ పొన్నతోట ప్రతాప రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రమును కేంద్రమును గురువారం నేలంపాడుగ్రామం లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల ఉద్దేశించి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలు ఆరోగ్యంగా వుండేందుకు, తమ గ్రామంకు మెరుగైన డాక్టర్లను పంపించి ఉచితంగా ఏడు రకాల పరీక్షలు నిర్వహించి, నయం కాని జబ్బులకు మెరుగైన ఆసుపత్రులకు తరలించి ఎంత ఖర్చైనా భరించి ఆపరేషన్లతో పాటు ఉచితంగా మాత్రలుఅందించడం గొప్ప విషయం అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఉచిత ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల ఇంటి వద్దనే డాక్టర్లకు పంపించడం ఇతర రాష్ట్రాల మంత్రులు ముఖ్యమంత్రులు,ముఖ్యమంత్రిజగన్‌అన్నను కొనియాడుతున్నారన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే వ్యక్తిని కోరుకోవాలన్నారు. కావున అభివృద్ధి చేసే నాయకుడిని నియోజకవర్గం లో ఎవరు అభివృద్ధి చేస్తున్నారో గుర్తించాలన్నారు. గతంలో ఈ గ్రామం ఇంత అభివృద్ధి చెందలేదని, మా కుటుంబ పాలనతోనే అభివృద్ధి జరిగిందన్నారు. నిరంతరం అభివృద్ధి కోసం పాటుపడతామన్నారు. కావున అభివృద్ధి చేసే నాయకులను గుర్తించుకోవాలని కోరారు. అనంతరం ఆయన ఉచిత ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. ఈశిబిరంలో వైద్య సేవలు చేసిన డాక్టర్ సుజాత, డాక్టర్ శబరీష్, డాక్టర్ ఇమ్రాన్, డాక్టర్ సుల్తానాలను అభినందిస్తూ ప్రజలకు మంచి సేవ చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీ వీరభద్రుడు, జెడ్పిటిసి సభ్యురాలు,లక్ష్మీదేవి మండల కన్వీనర్ కుమార్ రెడ్డి కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు గో డిగనూరు ఎంపీటీసీ పత్తి నారాయణ, ఎంపీడీవో మహమ్మద్ దౌళ, తాసిల్దార్ సుభద్రమ్మ, మండల విస్తరణ అధికారి సుదర్శన్ రావు, పంచాయతీ కార్యదర్శి సబియా బేగం, విఆర్ఓ వెంకట్రాంరెడ్డి,వైద్య ఆరోగ్య సిబ్బంది వెంకటమ్మ, రమణమ్మ, రామలింగారెడ్డి, మనోహర్, పుల్లయ్య వైసిపి నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, నారాయణరెడ్డి, గుండు సాహెబ్, భాస్కర్, నాగేశ్వరరావు,బాషా, తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా పాలనకు చరమగీతం పాడాలి..!

**రిలే నిరాహార దీక్షలో టీడీపీ నాయకులు**



దీక్ష కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** వైకాపాపాలనలో ప్రజలు విసిగిపోయారని చరమగీతంపాడాల్సిన సమయం అసన్నమైందని టీడీపీ నాయకులు గురురాజా దేశాయ్, ఈరన్న గౌడ్, కొండయ్య చౌదరి తదితరులు పేర్కొన్నారు. మాజీఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. గురువారం పట్టణంలోని స్థానిక 33 వ వార్డు మాజీ కౌన్సిలర్‌రామకృష్ణనాయుడుతో పాటుకార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున దీక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా ఉద్యోగాలు ఇప్పించడం చంద్రబాబు చేసిన నేరమా అని ప్రశ్నించారు. టీడీపీని దెబ్బ తీయాలని కుట్రతో చంద్రబాబు, లోకేష్‌లను ఇబ్బంది పెడుతున్నారని, ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. చంద్రబాబుకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజల్లో తీసుకెళ్తామని తెలిపారు. ఆయన అరెస్టుకు రాష్ట్రాలతో పాటు దేశంలో ఉన్న ప్రజలు అక్రమ అరెస్ట్ కు సంఘీభావం తెలిపారని, చంద్రబాబు నీతి నిజాయితీకి నిర్వచనం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాందాస్ గౌడ్, మిఠాయి నరసింహులు, దయసాగర్, తురేగల్ నజీర్ అహ్మద్, రంగస్వామి గౌడ్, సుందర్ రాజు, శిల్ప భాస్కర్, కలిముల్లా, సోమల గూడూరు బాషా, డాక్యుమెంట్ రైటర్ రవి, కటారి రాజేంద్ర, దేవేంద్ర, జయన్న, మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సరిహద్దులు దాటుతున్న పేదల బియ్యం

**చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు..**

**పెద్దకడబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడబూరు మండల కేంద్రంలో చౌక డిపోల ద్వారా నిరుపేదలకు అందాల్సిన సబ్సిడీ బియ్యాన్ని కొందరు వ్యక్తులు అక్రమంగా పట్టపగలు మండల రెవెన్యూ. పోలీసుస్టేషన్ ముందు గుండాటెంపోలు,ఆటోలు,బైకులు ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నా మండల రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారే తప్పా వాటిని అరికట్టలేక పోతున్నారనే విమర్శలు గ్రామంలో వెల్లువెత్తుతున్నాయి. బియ్యం అక్రమ రవాణా చేస్తున్న వారి పై రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. రేషన్ అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతున్న విషయాన్ని గ్రామస్తులు మండల తాహశీల్దార్‌కు ఫోన్లు ద్వారా సమాచారం అందించిన ఫలితం లేకపోలేదని పలువురు అంటున్నారు. అలాగే గతనాలుగైదు రోజుల క్రితం రాత్రి వేళల్లో 50బ్యాగులు బియ్యం సంచులు టెంపు ద్వారా అక్రమంగా తరలించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం. అలాగే హెచ్.మురువణీ. బాపులదొడ్డి, మేకడోనా, కల్లుకుంట,కంభళదిన్నె, గంగులపాడు, రాగిమాన్ దొడ్డి, బసలదొడ్డి, పెద్దకడబూరు, దొడ్డి మేకల తదితర గ్రామాల నుండి బియ్యం బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతున్న అధికారులు స్పందించక పోవుడం విచారకరం. అలాగే కనీసం మండలస్థాయి అధికారులు కూడా డీలర్ రేషన్ షాపులను కూడా తనిఖీలు కూడా చేయడం లేదని కార్డుదారులు అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా పౌరసరఫరాల శాఖాధికారులు స్పందించి బియ్యం అక్రమంగా రవాణా చేస్తున్న వారి పై దాడులు నిర్వహించాలని అలాగే డీలర్ షాపులు పై కూడా తనిఖీలు నిర్వహించి రేషన్ కార్డుదారులకు సక్రమంగా నిత్యావసర సరుకులు అందేలా చూడాలని పలువురు కార్డు వినియోగదారులు జిల్లా పౌరసరఫరాల శాఖాధికారులను కోరుతున్నారు.

# నేర్చుకున్న విద్యకు సార్థకత చేకూర్చాలి – చల్లా రాజశేఖర్ రెడ్డి

**అవుకుమేజర్,న్యూస్:** ఐటిఐ విద్యార్థులు నేర్చుకున్న విద్యకు సార్థకత చేకూరే విధంగా భవిష్యత్‌లో ప్రవర్తించాలని అవుకు మండల ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఐటిఐ కళాశాల వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సాధారణ విద్యార్థులకు జీవనోపాధి కల్పించడానికై తమ అన్నగారైన దివంగత ఎమ్మెల్సీ చల్లా రామకృష్ణా రెడ్డి అవుకులో ఐటిఐ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందని దీనిని విద్యార్థులందరూ ఉపయోగించుకొని తద్వార నేర్చుకున్న విద్యతో భవిష్యత్‌లో జీవనోపాధి పొందాలని అన్నారు. ఐటిఐలోని 8విభాగాలకు సంబంధించి ప్రథములుగా వచ్చిన విద్యార్థులకు ఆయన మెమోంటోలను అందజేశారు. అలాగే 150మంది విద్యార్థులకు ఉత్తీర్ణత ధృవపత్రాలను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నాగరాజు మాట్లాడుతూ ఈ ఐ.టి.ఐ కళాశాల విద్యార్థుల అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తోందని దీనిని ప్రతి ఒక్కరూ వినియోగించుకొని లబ్ధిపొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు తెలుగు రామప్పు, ఐటిఐ కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ధృవపత్రాలను అందజేస్తున్న ఎంపీపీ చల్లా

# పెండేకంటి సేవలు మరువలేనివి



పెండేకెంటి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్:** పెండేకంటి వెంకటసుబ్బయ్య చేసిన సేవలు మరువలేనివి అని యాగంటిపల్లె కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్టు ధనలక్ష్మి అన్నారు. గురువారం నాడు పెండే కంటి వెంకటసుబ్బయ్య వర్ధంతి సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం నందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సైంటిస్టు ధనలక్ష్మి మాట్లాడుతూ పెండేకంటి వెంకటసుబ్బయ్య కర్నాటక, బీహార్ గవర్నర్‌గా మరియు హనుమంతరాయ ఎడ్యుకేషనల్ మరియు చారిటుబల్ సొసైటీ వ్యవస్థాపకులుగానే కాక ఎన్నో విద్యాలయాలను వృత్తి విద్య కోర్సులను ప్రవేశపెట్టి ఎనలేని సేవలను చేశారని వారి సేవలను కొనియాడారు. రైతుల జీవనశైలిలో మార్పులు తెచ్చేందుకు కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేశారని బనగానపల్లె పరిసర ప్రాంతాలలో విద్యా సంస్థలను ఏర్పాటు చేసి నేడు విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేష్ కుమార్, కె.వి.కె శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# దుండగులను వెంటనే శిక్షించాలి

**– ఆర్కే కంబగిరి స్వామి మాదిగ**

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** ఏలూరు జిల్లా కోయల గూడెం మండలం రామానుజపురం గ్రామంలో స్వాతంత్ర్య సమరయోధులు భారత మాజీ ఉప ప్రధాని పీడిత వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ధ్వంసం చేసి విగ్రహం నుండి తల వేరు చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి రాజ్య ద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి ఎపీ ఎం.హెచ్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే కంబగిరిస్వామి మాదిగ డిమాండ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో అగ్రవర్ణ అహంకార కుల రాజకీయాలు చేస్తూ ఇలాంటి ఘటనలకు పాల్పడిన వారిపై బ్రాంచ్ మరియు ఇంటలిజెన్స్ డిపార్మెంట్ పర్యవేక్షించాలని తెలిపారు. భవిష్యత్‌లో పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, రాష్ట్ర పోలీసు డిజిపిని ఆర్కే కంబగిరి స్వామి మాదిగ డిమాండ్ చేశారు.

# హెబ్బటంలో అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలం హెబ్బటం గ్రామానికి చెందిన శేఖన్న (62) అనే రైతు అప్పుల భాదతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు హెడ్ కానిస్టేబుల్ లక్ష్మినాయక్ గురవారం తెలిపారు. తనకు ఉన్న మూడు ఎకరాలతో పాటు కౌలుకు చేసుకున్న ఐదు ఎకరాల్లో మిరప పంటను సాగు చేసుకున్నాడని చెప్పారు. పంట సాగు కోసం 11 లక్షల వరకు అప్పు చేశాడని పంట సరిగ్గా పండక చేసిన అప్పు తీరక జీవితంపై విరక్తి చెంది తన పోలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా చికిత్స నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పోందుతు మృతి చెందాడన్నారు. భార్యా జయమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# అల్లీపీరా స్వామిని దర్శించుకున్న తెలంగాణ ఎమ్మెల్యే



స్వామివారిని దర్శించుకుంటున్న తెలంగాణ ఎమ్మెల్యే

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు మండలం గుడికల్ గ్రామంలో వెలసిన శ్రీ సయ్యద్ సద్గురు అల్లి పీరా స్వామిదర్గాను తెలంగాణ రాష్ట్రంలోని గద్వాల బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, గద్వాల మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ రెడ్డిలు దర్శించు కున్నారు. వీరికి దర్గా పీఠాధిపతి సయ్యద్ ఘాజీ హుస్సేన్ పీరా స్వాములు వారిని పూలమాల, శాలువా వేసి ఘనంగా సన్మానించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్న తరుణంలో తన గెలుపుకోసం ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి దర్గాను దర్శించుకున్నారు.

# మెరుగైన వైద్యం అందించే లక్ష్యంతో జగనన్న సురక్ష



మహిళలు ఏర్పాటు చేసిన పోషకాహార స్టాళ్ళను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో నేడు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో బొగ్గులైన్, రైతునగరం, క్రాంతినగర్, బొమ్మలసత్రం, ఊడుమాల్పురం, వెంకటేశ్వరపురంకు సంబంధించిన వారికి నేడు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. పేదల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకమే జగనన్న సురక్ష అన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా రూపొందించిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రతి పేదవానికి ఆరోగ్య రక్షగా ఉపయోగపడుతుందని వివరించారు. పట్టణంలో, గ్రామాలలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్న వారు స్పెషలిస్టు డాక్టర్ల చేత పరీక్షలు చేయించుకుని వారి సూచనల ప్రకారం మందులు వాడుతూ ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి పేదవానికి మెరుగైన వైద్యం అందించే లక్ష్యంతో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని రూపొందించి ఇంటికి వైద్యులు వెళ్లి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకుని తగిన సూచనలు ఇస్తూ వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మెరుగైన చికిత్సలు వైద్యం అందిస్తున్నారని తెలిపారు.

# గజ్జల నీ స్థాయి తెలుసుకుని మాట్లాడు..


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సింగం భరత్ రెడ్డి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి తన స్థాయి తెలుసుకొని మాట్లాడాలని నోటికి ఏది వచ్చినట్లు అది మాట్లాడితే ఊరుకునేది లేదని బిజెపి నాయకులు సింగం భరత్ రెడ్డి హెచ్చరించారు. గురువారం ఆయన బిజెపి కార్యాలయంలో విలేక రుల సమావేశంలో మాట్లాడుతూ మా నాయకుడు తాలూకా బిజెపి బాధ్యులు భూమా కిషోర్ రెడ్డి పై ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి అజ్ఞానంతో తనస్థాయితెలుసుకోకుండాదిగజారుడు మాటలు మాట్లా డడం తమకు అభ్యంతరకరంగా ఉన్నాయన్నారు. భూమా కిషోర్ రెడ్డి గ్రామస్థాయి నుండి తాలూకా స్థాయి వరకు ఆళ్లగడ్డలో బిజెపిని బలోపేతం చేయడం జరిగిందన్నారు. భూమా కుటుంబం తరపున ఒక్కరే ప్రజల్లోకి వెళ్తున్నారని గ్రామాల్లో తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటున్నారన్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను ఆయన చెప్పడం మీకు తప్పుగా అనిపించిందా అని సింగం ప్రశ్నించారు. గజ్జల రాఘవేంద్రారెడ్డి నీస్థాయిఏమిటో అందరికి తెలుసు అన్నారు. సారా కల్తీ మద్యం అమ్మి కేసులు పెట్టించుకుని, పోలీస్ స్టేషన్‌లకు తిరిగిన సంగతులు గుర్తుకు లేదాఅనిఅన్నారు. నీవు మా నాయకుడు కిషోర్ గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నావని ఆయన గురించి మాట్లాడే సరికి నీ స్థాయి ఏమిటో తెలుసుకుని మాట్లాడాలన్నారు. 2014లో ఆళ్లగడ్డకు వచ్చావని నీవు డబ్బు మదంతో అసభ్యకరంగా మాట్లాడుతున్నావని సంస్కారంగా మాట్లాడమని హితవు పలికారు. కరోనా లో ఇసుక మాఫియా చేసి నీవు తప్ప ఎవరు బాగుపడలేదని సింగం ఆరోపించారు. నీది పులి గాండ్రింపులు కావని పిల్లి గాండ్రి పులు అని ఎద్దేవా చేశారు. తిక్క తిక్కగా మాట్లాడితే చూస్తూ ఊరుకు నేది లేదన్నారు. నీవు రెచ్చగొట్టే మాటలు మాట్లాడి ఆళ్లగడ్డను నీవు ఫ్యాక్షన్ దిశగా తీసుకెళ్లే లాగా చేస్తున్నావన్నారు. తన దగ్గర ఉన్న నాయకులు కార్యకర్తలు పద్ధతిగా మాట్లాడే విధంగా చూడాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అన్నెం ఓబుల్ రెడ్డి మాట్లాడు తూ మా నాయకుడు భూమా కిషోర్ రెడ్డి వరకు ఎందుకని నీవు ఎంపిటిసికి రాజీనామా చేస్తే నేనే నీకు పోటీకి సిద్ధమన్నారు. ఈ సమావేశంలో నాగిరెడ్డి పల్లె శంకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, హుస్సే న్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

నంద్యాల డి సి సి అధ్యక్షులు జె.లక్ష్మీ నరసింహ యాదవ్


ఆర్థిక సహాయం అందజేస్తున్న నంద్యాల డి సి సి అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ యాదవ్

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు వడ్డే సంపంగి రామకృష్ణ ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందారు. ఈ సందర్భంగా రాష్ట్రపిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు సూచనల మేరకు నంద్యాల పట్టణంలోని రామకృష్ణ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను నంద్యాల పార్ల మెంట్ అధ్యక్షులు జంగిటి లక్ష్మీనరసింహ యాదవ్ పరామర్శించి కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో రామకృష్ణ సతీమణికి 86500/- (ఎనబై ఆరు వేల ఐదు వందల రూపాయలు) వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. అంతే కాకుండా రామకృష్ణ కుమారుల చదువుల విషయంలో లక్ష్మీ నరసింహయాదవ్ పాఠశాల యాజమాన్యాలతో మాట్లాడి చదువులకు అయ్యే ఫీజు విషయంలో రామకృష్ణ కుమారులకు భరోసా ఇచ్చారు. అనంతరం పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజుతో రామకృష్ణ సతీమణికి ఫోన్‌లో మాట్లాడించి భరోసా ఇప్పించారు. తన పిలుపుకు స్పందించి వివిధ నియోజక వర్గ లలో స్వచ్ఛందంగా తమకు తోచిన విదంగా ఆర్థిక సహాయం అందించిన ప్రతి నాయకుని ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు లక్ష్మి నరసింహ యాదవ్,ఈ కార్యక్రమములో నంద్యాల పట్టణ అధ్యక్షుడు దాసరి చింతల య్య,డిసిసి ప్రధానకార్యదర్శి డాక్టర్ గార్లపాటి మద్దులేటి స్వామి,మంత్రాలయం ఇంచార్జ్ కె.బాబూరావు,మైనారిటీ సెల్ రాష్ట్ర సెక్రటరీ శంషూల్ ,పాణ్యం నియోజకవర్గం కో ఆర్డినేషన్ సభ్యులు వడ్డే సాంబశివుడు,ఆళ్లగడ్డ నియోజకవర్గ కో ఆర్డినేషన్ సభ్యులు బరగొడ్ల హుస్సేన్,స్టేట్ సోషల్ మీడియా కన్వీనర్ ఎస్. లక్ష్మన్న ,సిరివేళ్ళ మండల అధ్యక్షులు పసుపులేటి లక్ష్మీ నరసింహ ,తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆరోగ్య సురక్ష


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

**మిడ్తూరు, మేజర్‌న్యూస్ :** పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైసీపీ ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మిడ్తూరు మండల పరిధిలోని మాసాపేట గ్రామంలో జడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యుగంధర్‌రెడ్డి మాట్లాడుతూ రోగులకు అవసరమయితే మెరుగైన వైద్యం కోసం ఆరోగ్య శ్రీ, ఎంప్యానల్‌ను ఏర్పాటు చేసి ప్రభుత్వ వైద్యశాలలకు పంపడం జరుగుతుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్రింద ఆరోగ్య పథకం క్రింద సేవలు అందించేందుకు ఎఎన్ఎంలు, వాలంటీర్లు, ఆశా వర్కర్లు వైద్య సిబ్బందితో కలసి ఇంటింటికి తిరుగుతూ సర్వే నిర్వహించి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందిస్తున్నామని యుగంధర్‌రెడ్డి అన్నారు. ఎంపీడీవో జిఎన్ఎస్‌రెడ్డి , డిప్యూటి తహశీల్దార్ షేక్ నవాజ్, కడుమూరు పిహెచ్‌సి సెంటర్ వైద్యులు డా. శివకుమార్ గౌడ్, రాజు, తలముడిపి డా. మద్దిలేటి మెరుగైన వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం 531 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి చిన్న పిల్లలకు,పెద్దలకు తదితర రకాల వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జయమ్మ, సర్పంచ్ షంసున్, వైసీపీ సీనియర్ నాయకులు వంగూరు జనార్ధన్‌రెడ్డి, అన్వర్ బాష, మహబూబ్‌బాష, స్పెషలిస్టు డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## దీక్షకు సంఘీభావం తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు..మాజీ ఎమ్మెల్యే బీవీ


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** మాజీ సీఎం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసిస్తూ గత 33 రోజులుగా వివిధ కార్యక్రమాలతోపాటు రిలే నిరాహార దీక్షలు చేపట్టి సంఘీభావం తెలిపినఎమ్మిగనూరునియోజకవర్గం టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, ప్రజలకు మాజీ ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ విధమైన అవినీతి జరగని స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబుపై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించడం అమానుషమని ఆయన పేర్కొన్నారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు నీతి, నిజాయితీకి మారు పేరు అన్నారు. ప్రపంచవ్యాప్తంగాచంద్రబాబు అక్రమ అరెస్టుకు అనేక మంది ఐటీ ఉద్యోగులు నిరసనలు తెలిపారన్నారు. వైసీపీ ప్రభుత్వం ఎన్నిరకాలు ఇబ్బందులు పెట్టిన తెలుగుదేశం పార్టీ విజయం అడ్డుకోలేరన్నారు. ప్రజలంతా చంద్రబాబు పక్షాన నిలబడి పోరాటం చేస్తారన్నారు. న్యాయ వ్యవస్థ పై గౌరవం ఉందని, చంద్రబాబుకి ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని, కడిగిన ఆణిముత్యంలోబయటకు వస్తారన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం చంద్రబాబు మళ్ళీ సీఎం అవుతారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అలాగే భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్తలు ఇంటింటి వెళ్లి ప్రచారాన్ని నిర్వహించాలన్నారు.

# జగనన్న లేఔట్‌లో నిర్మించిన గృహాలకు గృహ ప్రవేశాలు

– జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి

**నందికొట్కూరు, మేజర్‌న్యూస్ :** జగనన్న లేఅవుట్ కాలనీల్లో నిరుపేదలకు ఇళ్లు పథకంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 44వేల గృహాలు మంజూరు చేశామని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం నిరుపేదలందరికీ ఇళ్లు పథకం కింద ప్రతి పేదవాడికి గూడు కల్పించాలన్న ప్రధాన నేపథ్యంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 7.43లక్షల ఇళ్ళను పూర్తి చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజకవర్గం, సామర్లకోటలో వైయస్సా జగనన్న హౌసింగ్ కాలనీ లేఔట్‌లను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించే కార్యక్రమాన్ని నందికొట్కూరు పట్టణం పగిడ్యాల రోడ్‌లోని వైయస్సార్ జగనన్న కాలనీ లేఔట్ సమీపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో లైవ్‌ద్వారా జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్‌బాషా, ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్, ఎమ్మెల్సీ ఇషాక్‌బాషా, మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హ బీబుల్లా, మున్సిపల్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ రబ్బాని, హౌసింగ్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రమాదేవి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు. గృహ ప్రవేశాల అనంతరం జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని 322 వైయస్ జగనన్న లేఔట్లు, సొంత స్థలాలు కలిగిన 44 వేల మందికి గృహాలు మంజూరు చేశామన్నారు. ఇప్పటి వరకు 31 వేల గృహాలు లబ్ధిదారులు పూర్తి చేసుకున్నారన్నారు. నందికొట్కూరు మున్సిపాలిటీకి సంబంధించి వైయస్సార్ జగనన్న లేఔట్ లో 526 గృహాలు మంజూరు కాగా ఇప్పటి వరకు 209 గృహాలు పూర్తి


వైయస్సార్ జగనన్న కాలనీ ప్రారంభిస్తున్న దృశ్యం

చేసుకున్న గృహాలకు గృహ ప్రవేశాలు ప్రారంభించామన్నారు. వివిధ నిర్మాణ దశలలో గృహాలు ఉన్నాయని, ఇందుకు సంబంధించి గృహ నిర్మాణ శాఖ ద్వారా రూ.6.28కోట్లు ఖర్చు చేశామన్నారు. తాగునీటి సరఫరా కొరకు రూ.67.5లక్షలు, విద్యుత్‌కు రూ.80లక్షలు, రహదారుల నిర్మాణానికి 25లక్షలు, పైలాన్ కొరకు రూ.50వేలు, ఆర్చి నిర్మాణానికి రూ.5లక్షలు ఖర్చు చేశామన్నారు. లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా నిత్యావసర వస్తువుల సరుకులను కూడా ఇక్కడే పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీ పోచా మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి తిండి, కూడు, గుడ్డ అత్యవసరమని ఇందులో భాగంగా ప్రతి నిరుపేద కుటుంబానికి గృహాన్ని నిర్మించి ఇవ్వాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయ మన్నారు. జగనన్న లేఔట్‌లో 209 మంది గృహాలు పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు.

# కేశవరెడ్డి పాఠశాలలో ఘనంగా క్రీడోత్సవాలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** కర్నూలు నగరంలోని కేశవరెడ్డి పాఠశాలలు తమ 7బ్రాంచర్‌లోల 3వతరగతి నుంచి 10వతరగతి విద్యార్థిని, విద్యార్థుల మధ్య అంతర్గత క్రీడా పోటీలు నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో నిర్వహించారు. గురువారం ఓల్డ్‌టౌన్ చిత్తారి స్ట్రీట్‌కేశవరెడ్డి పాఠశాలల విద్యార్థు


విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేసిన దృశ్యం

లు వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి మెడల్స్, సర్టిఫికెట్స్ పొందారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి వ్యవస్థాపక అధ్యక్షుడు కేశవరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలల్లో చదువుతోపాటు క్రీడలకు కూడా ఉన్నత స్థానాన్ని ఇస్తున్నాయనడంలో ఈ క్రీడాత్సోవాలే నిదర్శనమన్నారు. విద్యార్థులు నిరంతరం చదువులే కాకుండా క్రీడల్లో రాణించేలా వారిలో ఉన్న ప్రతిభ వెలికితీసే ఉత్తమ క్రీడాకారులు తీర్చిదిద్దడంలో తమ పాఠశాలలు ఎల్లప్పుడూ ముందుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, యాజమాన్య సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలు దండగ కాదు.. పండుగ

– జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి.రంగారెడ్డి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** క్రీడల్లో పాల్గొంటే జీవితం దండగ కాదని, పండుగ అవుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి.రంగారెడ్డి పేర్కొన్నారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు క్రీడల్లో పాల్గొంటే శారీరక ధృఢత్వంతోపాటు మానసిక వికాసం కలుగుతుందన్నారు. జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం ఔట్‌డోర్ స్టేడియంల నిర్వహించిన అథ్లెటిక్స్, సెపక్‌తక్రా, టెన్నికాయిట్, జిమ్నాస్టిక్స్ జిల్లా జట్ల ఎంపిక కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల వైపు కూడా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ ఫెడరేషన్ కార్యదర్శి లక్ష్మయ్య, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి వెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డి, శ్రీనివాసులు, కిషోర్, శేఖర్, ఎండి.బాష పాల్గొన్నారు.



# అమృత్ కలశ యాత్రలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** వీరుల త్యాగాలను దేశపౌరులు గుర్తుంచుకునేలా చేపడుతున్న అమృత్‌కలశ యాత్రలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బాయినేని శ్రీనివాసులు పిలుపునిచ్చారు. గురువారం డాక్టర్ అబ్దుల్‌హక్ ఉర్దూ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అమృత్ కలశ యాత్రలో భాగంగా


మట్టి, బియ్యం సేకరిస్తున్న దృశ్యం

రిజిస్ట్రార్, సిబ్బంది, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తెచ్చిన మట్టిని, బియ్యంను కలశంలో సేకరించారు. అనంతరం బాయినేని శ్రీనివాసులు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ జెఎండి.షఫి, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ వెంకటప్ప, ప్రోగ్రామ్ అధికారి పాల్ కృపాకర్, సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## కోట కందుకూరులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే గంగుల నాని

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** సంక్షేమం అభివృద్ధి వైకాపా ప్రభుత్వంతోనే సాధ్యమైందని శాసనసభ్యులు గంగుల నాని అన్నారు. ఆళ్లగడ్డ మండలం కోటకందుకూరు గ్రామంలో గురువారం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగాస్వాగతం పలికారు. గడపగడపకు వెళ్లి తమ ప్రభుత్వం ద్వారా గడపదారునికి అందిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి సంక్షేమం వైకాపా ప్రభుత్వంతోనే సాధ్యమైందని రానున్న రోజుల్లో ప్రజల కోసం ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. వైకాపా ప్రభుత్వంను ఆదరించాలని, వచ్చే ఎన్నికల్లో వైకాపాను నిండు మనసుతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి ,వైఎస్సార్సీపీ నాయకులు రాజగోపాల్ రెడ్డి, రామకృష్ణ, శేఖర్,కొలిమి బాష, బాచేపల్లే ఎంపీటీసీ కశెట్టి నాగేశ్వర రావు, ముత్తులూరు వైఎస్సార్సీపీ నాయకులు మధు పలువురు వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి.. టీజీ భరత్



టీజీ భరత్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నా వంతుగా కృషి చేస్తానని తెలుగుదేశం పార్టీ కర్నూలు నియోజకవర్గ ఇన్‌చార్జి టీజీ భరత్ అన్నారు. గురువారం నగరంలోని తన కార్యాలయంలో సీనియర్ జర్నలిస్టులు వినతిపత్రాన్ని అందజేశారు. చాలిచాలని జీతాలతో జర్నలిస్టులు విధులు నిర్వహిస్తున్నారని, ఇంటి బాడుగ కట్టలేని పరిస్థితుల్లో ఉన్నారని టీజీ భరత్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మీసాల రామస్వామి, మధుసూధన్‌రెడ్డి, శ్రీనివాసులు, నజీర్ పాల్గొన్నారు.

## టీడీపీ ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ



కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు బనగానపల్లె నియోజకవర్గ పరిశీలకుడు బాజీ చౌదరి ఆధ్వర్యంలో ఓల్డ్ రైస్‌మిల్ ఏరియాలో ఇంటింటికి కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాబుకు అండగా నిలవాలంటూ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్, రాయలసీమ సలాం, అల్తాఫ్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్విజ్, డ్రాయింగ్ పోటీల్లో గురురాజ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

**నంద్యాలనూనెపల్లె, మేజర్‌న్యూస్ :** జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ ఎయిడ్స్ ప్రివెన్షన్ కంట్రోల్ యూనిట్ వారు నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో శ్రీ గురురాజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించి పారితోషకాన్ని అందుకున్న విద్యార్థులను స్కూల్ డైరెక్టర్ షేక్షావలిరెడ్డి అభినందించారు. అలాగే నంది విజ్ఞాన కేంద్రం వారు నిర్వహించిన జిల్లా స్థాయి డ్రాయింగ్ పోటీలలో సబ్ జూనియర్ విభాగంలో సి.నాగ మనోజ్ ప్రథమ స్థానం, సీనియర్ విభాగంలో డి సుబ్బరాయుడు ద్వితీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా షేక్షావలిరెడ్డి విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు.

## ఈ-క్రాప్ ద్వారా రైతులకు ఎంతో లబ్ధి

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి**

**కర్నూలు, మేజర్‌న్యూస్ :**

ఈ-క్రాప్ ద్వారా రైతులకు ఎంతో లబ్ధి చేకూరుతుందని, అందుకుగాను వందశాతం ఈ-క్రాప్ త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి అన్ని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం విజయవాడ నుంచి భూముల రీ-సర్వే, జాతీయ రహదారులు- భూసేకరణ, వ్యవసాయం, పశుసంవర్ధక, డైరీ రంగ అభివృద్ధి, తృణధాన్యాలు, ఎన్‌ఆర్‌ఈజీఎస్, జల్‌జీవన్‌మిషన్, జగనన్నకు చెబుదాం, అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని రాయలసీమ ప్రాంతంలో వర్షాభావ పరిస్థితుల వల్ల వ్యవసాయంపై ప్రభావం గురించి కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. కరువు నివారణకు సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. రైతులందరికీ సకాలంలో విత్తనాల సరఫరా జరిగేలా చూడాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ జి.సృజన, జేసీ నారపురెడ్డి మౌర్య, సీపీఓ అప్పలకొండ, జడ్పీ సీఈవో నాసరరెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ సుబ్రమణ్యం, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం.. ఎమ్మెల్యే ఆర్థర్



వైద్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్థర్

**పాములపాడు ,మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకువరం లాంటిదని నందికొట్కూరు ఎమ్మెల్యే తోగురు ఆర్థర్ అన్నారు.ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. గురువారం మద్దూరు గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే తోగురు ఆర్థర్ వైద్య శిబిరాని పరిశీలించారు వైద్య సేవల గురించి వివరాలుఅడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చరిత్రాత్మక ఘట్టమన్నారు. గ్రామాలకే స్పెషలిస్ట్ వైద్యులు తరలివచ్చి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం రాష్ట్రంలో మునుపేన్నడూ చూడలేదని చెప్పారు.వ్యాధిగ్రస్తులని గుర్తించి వారికి శిబిరాలలో గుండె సంబంధిత పరీక్షలు, బీపి, షుగర్, థైరాయిడ్, కంటి పరీక్షలు ఇతర జనరల్ చెకప్‌లు చేసి వైద్య చికిత్స అందిస్తున్నారని చెప్పారు. ఇంకా మెరుగైన వైద్యం అవసరమనుకుంటే ఆరోగ్య శ్రీ పథకం ద్వారా కార్పొరేట్ హాస్పిటల్‌కి రెఫర్ చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను చేపడుతున్న సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి అవసరం రాష్ట్రానికి ఎంతో ఉందన్నారు.ఈ ప్రభుత్వానికి మరొక్కసారి అవకాశమిచ్చి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రత్న రాధిక, మండల వైద్య అధికారిని నాగలక్ష్మి దేవి, గులాబ్షా, ఈవోఆర్డి శ్రీనివాసులు నాయుడు,ఎంపీపీ సరోజినీ వర్జినియ, ముడియాల రమణారెడ్డి, కో ఆప్షన్ మెంబర్ ముర్తుజావలి, కార్పొరేషన్ డైరెక్టర్ రామసుబ్బయ్య,సర్పంచ్ అత్తరునిసా, ఇస్కాల సర్పంచ్ మౌలాలి, వేంపెంట సర్పంచ్ మాణిక్యమ్మ,వైసిపి నాయకులు భీమ శేఖర్ , రఘురామిరెడ్డి,మాలిక్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే గంగుల



పెద్ద భోదనంలో ఆయుష్మాన్ భవనమును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చాగలమర్రి మండలంలోని నేలంపాడు, రాంపల్లి,పెద్ద భోదనం గ్రామాలలోని, రూ2,57,00,000 నిధులతో సచివాలయము, ఆయుష్మాన్ భవనము, రైతు భరోసా కేంద్రం సీసీ రోడ్లు,,40,వ జాతీయ రహదారి నుండి, తారు రోడ్డు కు ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి గురువారం ప్రారంభించారు. మండలంలోనినేలంపాడు గ్రామంకు ప్రారంభోత్సవమునకు రాగానే గ్రామ సర్పంచ్ పొన్నతోట ప్రతాపరెడ్డి, నారాయణరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి గుండు సాహెబ్,బాషా, నాగేశ్వరరావు, ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పురవీధుల ఊరేగింపుగా తీసుకెళ్లి, సచివాలయ భవనమును,ఆయుష్మాన్ భవనమును, రైతు భరోసా కేంద్రమును, సిసిరోడ్లనుఈ సందర్భంగా ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల నాని మాట్లాడుతూ గ్రామము భూమా వర్గం మద్దతుగా కొనసాగేది, అప్పట్లో,ఇన్ని కోట్లరూపాయల అభివృద్ధితో జరగకపోవడం విశేషం. అభివృద్ధిలో మరో మెట్టు మనం ముందుకేసి ఏఎంసీ నిధులతో 40వజాతీయ రహదారి నుండి నీలంపాడు వరకు తారు రోడ్డు వేయడం జరిగింది.గంగుల వర్గంకు చెందిన పన్ను తోట ప్రతాపరెడ్డి సర్పంచ్ కావడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారం వల్ల ఈ పనులను చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. మా నేత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కులం వర్గం మతం చూడకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడం జరిగింది. అలాగే రాంపల్లి గ్రామంలో నువ్వు ఏడు లక్షలతో సిసి రోడ్లను, పెద్ద బోధనలో ఆయుష్మాన్ భవనము ప్రారంభించడం జరిగింది. నీలంపాడు గ్రామంలో ఇంత అభివృద్ధి జరిగిందని గ్రామ ప్రజలే కితాభిస్తున్నారన్నారు.గతంలోవరద నష్టంతో నష్టపోయిన బాధితులు అందరిని కూడా ఆదుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. అభివృద్ధి చేశాం ఆదరిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని ప్రజలను కోరారు. రాంపల్లి రోడ్డును తోపుల నరసింహుడు రమణ ఆధ్వర్యంలో, పెద్ద భోదనంలో సర్పంచ్ ముడియం శివమ్మ, ఎంపిటిసి నరసింహులు, రమణారెడ్డి వెంకట్రాంరెడ్డి, యామ నర్సింహారెడ్డి, నరేష్ సింహారెడ్డి నారపురెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వీరభద్రుడు, జెడ్పిటిసి సభ్యురాలు లక్ష్మీదేవి రాష్ట్ర ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ బాబులాల్, ఆ పార్టీ మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, గొడిగినూరు ఎంపీటీసీ సత్యనారాయణ, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గణేష్ రెడ్డి సింగిల్ విండో అధ్యక్షులు దస్తగిరి, గోవిందయ్య, మేకల రమేష్, మేకల రఘురామయ్య ఎంపీటీసీ సభ్యులు బేబమ్మ, నరసింహుడు, లక్ష్మిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ వైస్ నరసింహారెడ్డి, బాల ఉషన్ రెడ్డి, బ్రాహ్మణపల్లి శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి, బొల్లు భాస్కర్ పిట్టి ఏసన్న ఎంపీడీవో మహమ్మద్ దౌల, తాసిల్దార్ సుభద్రమ్మ, మండల విస్తరణ అధికారి సుదర్శన్‌రావు, డిఈలు సుబ్బరాయుడు, ఏడిఏ రామ్మోహన్ వ్యవసాయ అధికారిరంగా నేతాజీ, పంచాయతీ కార్యదర్శి సబియా బేగం, విఆర్ఓ వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికలలో వైసిపికి చరమగీతం పాడుదాం

**డోన్ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ధర్మారం మన్నె సుబ్బారెడ్డి**



దీక్షను ఉద్దేశించి మాట్లాడుతున్న ధర్మారం మన్నె సుబ్బారెడ్డి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** రాబోయే ఎన్నికలలో వైకాపా ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్దంగా ఉండాలని, వైకాపా చేస్తున్న అవినీతి అక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తూ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి సన్నద్ధం కావాలని డోన్ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ధర్మారం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. చంద్రబాబునాయుడి అరెస్ట్‌కు నిరసనగా చేపట్టిన నిరసన దీక్షలు గురువారం నాటికి 30వ రోజుకు చేరుకున్నాయి. నిరసన దీక్షలో మండల పరిధిలోని గోసానిపల్లె, చింతలపేట గ్రామాల టిడిపి నాయకులు కూర్చున్నారు.అనంతరం దీక్షలో కూర్చున్న వారికి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణలు ఉదయం సంఘీబావం తెలిపి అనంతరం సాయంత్రం 5:00 గంటలకు దీక్షలో కూర్చున్న వారికి మండల టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులుయాదవ్ అధ్యక్షతన నిమ్మరసం అందించి దీక్షను విరమింపచేశారు. దీక్షలో కూర్చున్న వారిలో గోసానిపల్లె, చింతలపేట గ్రామాల టిడిపి నాయకులు మల్లయ్య, ఎల్‌ఐసి శ్రీరాములు, నారాయణ, ధనుంజయ, నారాయణ, రాజు, సుంకన్న, ఓబులేసు, కిట్టు, శ్రీరాములు, నారాయణ, శివకుమార్, శివ, మల్లయ్య, శివప్రసాద్, వేణు, దివాకర్, నారాయణ, సురేష్, రామకృష్ణ, కిట్టు, మధు, కిట్టన్న, మధు, రంగస్వామి, మనోహన్‌లు కూర్చున్నారు. దీక్షకు సంఘీబావం తెలిపిన వారిలో నాయకులు మాజీ ఎంపిపి ఆర్‌ఈ.రాఘవేంద్ర, మురళీకృష్ణగౌడ్, ప్యాపిలి మండల టిడిపి అధ్యక్షుడు గండికోట రామసుబ్బయ్య, అబ్బిరెడ్డిపల్లె గోవిందు, కుమ్మరి సుధాకర్, గోవిందు, మహమ్మద్‌రఫీ, గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు సుబ్బరాయుని హుండి లెక్కింపు

**- రూ. 22.83 లక్షలు**

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :**

ప్రముఖ శైవ క్షేత్రం పాణ్యం మండలంలోని ఎస్ కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రమణ్యేశ్వరస్వామి దేవస్థానం నందు గురువారం నిర్వహించిన హుండి లెక్కింపులో రూ. 22,83,805 లు నగదు, 689 గ్రాముల వెండి వచ్చినట్లు ఆలయ ఈవో ఎం. రామకృష్ణ తెలిపారు. ఈ లెక్కింపు నంద్యాల డివిజన్ దేవాదాయశాఖ తనిఖీ అధికారి శశికుమార్ పర్యవేక్షణలో నిర్వహించారు. గత జూన్ 30వ తేదీ నుంచి నేటి వరకు ఈ హుండి ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కృష్ణారెడ్డి, శివరామిరెడ్డి, అర్చకులు వీరయ్య స్వామి, శర్మ, నారాయణస్వామి, పాణ్యం పోలీసులు, నందివర్గం బ్యాంక్ అధికారులు, నంద్యాల సేవా సమితి మహిళలు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం | 13 అక్టోబర్ 2023

## మొక్కుబడిగా కర్నూలు మండల సర్వసభ్య సమావేశం



సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కర్నూలు మండల సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షురాలు డి.వెంకటేశ్వరమ్మ అధ్యక్షతన కర్నూలు ఎంపీపీ సమావేశ మందిరంలో గురువారం మొక్కుబడిగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అధికారులు తమ నివేదికలను సమావేశంలో నివేదించారు. కర్నూలు ఎంపీడీవో ఆజామ్‌ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలు ఉండటం వల్ల సమావేశం కొనసాగించలేకపోతున్నామనానరు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ రంగస్వామి, పంచాయతీరాజ్ ఏఈ రవిమోహన్‌రెడ్డి, ఉపాధి హామీ పథకం ఏపీవో మధుబాబు, వ్యవసాయ అధికారి విశ్వనాథం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, వైద్య, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మైనర్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు పట్టణ పరిధిలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి కర్నూలు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు కర్నూలు ట్రాఫిక్ డీఎస్పీ నాగభూషణం ఉత్తర్వులతో గురువారం ట్రాఫిక్ సీఐ గౌతమి నగరంలోని ముఖ్యమైన ప్రదేశాల్లో మైనర్ డ్రైవింగ్‌లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నగరంలోని రాజ్‌విహార్, గాయత్రి ఎస్టేట్, సీ క్యాంపు సర్కిల్, రైల్వేస్టేషన్ రోడ్డు సర్కిల్ సెంటర్లలో డ్రైవ్ నిర్వహించారు. 11మంది మైనర్లను పట్టుకున్నారు. పట్టుకున్న వాహనాలను ఆర్టీవో కార్యాలయానికి తరలించారు.

### కందిపంట సాగులో

## కొద్దిపాటి మెలకువలు పాటిస్తే అధిక లాభాలు



పొలంబడి కార్యక్రమంలో మాట్లాడుతున్న హేమలత

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** కందిపంటను సాగుచేసే రైతులు కొద్దిపాటి మెలకులు పాటిస్తే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించవచ్చని జిల్లా వనరుల కేంద్ర వ్యవసాయ అధికారి హేమలత అన్నారు. గురువారం ఆత్మకూరు రైతులతో కలిసి కందిపంటపై వైఎస్సార్ పొలంబడి క్యాక్రమాన్ని వ్యవసాయాధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వనరుల కేంద్ర వ్యవసాయాధికారి హేమలత మాట్లాడుతూ విత్తనాలు వేసిన 90-100 రోజుల లో చిగుళ్లను ఒక అడుగు మేర కత్తరించి, ఎకరాకు 5 లింగాకర్షక బుట్టలు అమర్చి వనగపచ్చ పురుగు ఉనికిని గుర్తించవచ్చున్నారు. అలాగే ఎకరాకు పది పక్షి సావరాలను ఏర్పాటు చేసి పురుగు ఉనికిని గుర్తించాలన్నారు. పరుగుల ఉనికిని గుర్తించిన వెంటనే వేపనూనె పిచికారి చేయాలని అన్నారు. కొద్దిపాటి మెలకులు పాటిస్తే పంటసాగులో అధిక దిగుబడి పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ వ్యవసాయ సలహా మండలి చైర్మన్ షేక్‌బైరాపురం మహబూబ్ బాష, కౌలు రైతు సంఘం అధ్యక్షులు తపాల అశ్రఫ్ అలి, ఎంపిఇఓ రవిగౌడు,వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పురంధేశ్వరిపై వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరిపై ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామక్రిష్ణారెడ్డి వ్యక్తిగత విమర్శలు చేయడం బాధకరమని, ఇలాంటి విమర్శలను సహించేది లేదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ అన్నారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎవరు ఏ పార్టీలోనైనా ఉండవచ్చని, విమర్శలు వ్యక్తిగతం చేయడం సమంజసం కాదన్నారు. చంద్రబాబు అరెస్టు తీరును తమ నాయకురాలు పురందేశ్వరి ఖండించారని, దానిని తప్పుడు పట్టడం వైసీపీకి తగదన్నారు. మీ చేసిన అవినీతి ప్రశ్నిస్తే వ్యక్తిగతం విమర్శించడం తగదని, ప్రజల్లో మీ అవినీతిని, కుంభకోణాలను బయటపెడతామని హెచ్చరించారు. మద్యంపై సైతం వైసీపీ ప్రభుత్వం అప్పు చేసి విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇలాంటి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

### 16న కలెక్టరేట్ వద్ద జరిగే

## మహాధర్నాను జయప్రదం చేయండి



**ఆదోని రూరల్, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి, ఆదోని మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్‌బాబు, ఆం.ప్ర.రైతు సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీరెడ్డి, సీపీఐ మండల, పట్టణ కార్యదర్శులు సుదర్శన్, కల్లుబావి రాజులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈనెల 16న కలెక్టరేట్ వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలన్నారు. రైతులు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను రద్దు చేయాలని, పత్తి పంటకు ఎకరాకు రూ.50వేలు, టమోటా పంటలకు ఎకరాకు రూ.30వేలు, మిర్చి పంటకు ఎకరానికి రూ.లక్ష పంట నష్టపరిహారం ఇవ్వాలని, 55సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు నెలకు రూ.5వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శులు హర్షద్, కుమారస్వామిలు, ఆం.ప్ర. కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ. ఆం.ప్ర. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొత్తూరు గంగన్న, ఏఐటీయుసీ జిల్లా సమితి సభ్యులు షేక్షావలి, ఇన్సాఫ్ కమిటీ నాయకులు మెకానిక్ వలి, నాయకులు బోయ ప్రకాష్, రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### యువతీ యువకులకు

## ఉద్యోగావకాశాలు కల్పించడమే ఇంటర్న్‌షిప్




మాట్లాడుతున్న సిన్‌క్రియోన్ కంపెనీ హెచ్‌ఆర్ మేనేజర్ ప్రశాంత్

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో గురువారం నిరుద్యోగ యువతీ, యువకులు పాల్గొన్నారు. ఉత్తీర్ణులైన వారికి టెక్నికల్ రౌండ్ నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి తెలిపారు. ఉద్యోగ మేళాలు రాబోయే కాలంలో మరిన్ని నిర్వహించి మారిన విద్యా విధానంకు అనుగుణంగా నిరుద్యోగ యువతి యువకులకు, విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు ఇంటర్న్‌షిప్‌లు కల్పించడమే కళాశాల ధ్యేయమని తెలిపారు. ఉద్యోగ మేళాలో ఎంపికైన వారికి సిన్‌క్రియోన్ కంపెనీలో ట్రెయినీ యుఎస్ ట్యాక్సేషన్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేయుటకు అవకాశం కల్పించడం జరుగుతుందని, వీరికి రూ.14వేల వేతనంతో పాటుగా రవాణా సదుపాయం, భోజన వసతి కల్పించడం జరుగుతుందని కంపెనీ సీనియర్ హెచ్‌ఆర్ ప్రశాంత్ తెలిపారు. ఈజాబ్ మేళాలో 200మంది యువతీ యువకులు పాల్గొన్నారు. జాబ్ మేళాను యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుబ్బయ్య, కంపెనీ ప్రతినిధి నాగేశ్వరరావు, డైరెక్టర్ విశ్వ, కళాశాల మేనేజర్ ప్రగతిరెడ్డి, ప్లేస్‌మెంట్ అధికారి కుమార్‌లు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో పేదల ఆరోగ్యం పదిలం

### - కొత్తపల్లిలో ముగిసిన సురక్ష క్యాంపులు



మెడికల్ కిట్లను అందజేస్తున్న అధికారులు

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** పేదల ప్రజలను ఆరోగ్యంగా ఉంచడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్షతో పేద ప్రజల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ రమణమ్మ, డిప్యూటి తహశీల్దార్ పెద్దన్నలు తెలిపారు. గురువారం మండలంలోని పెద్దగుమ్మడాపురం గ్రామంలోని గ్రామ సర్పంచ్ నక్క విజయ్‌కుమార్ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టిక ఆహారాల పంపిణీ ప్రదర్శన చేశారు. గ్రామంలోని ప్రతి ఒక్కరికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. మొత్తం 592మంది ఆరోగ్య పరీక్షలు చేసి 15 మంది రోగులకు మెరుగైన వైద్యం కోసం ప్రత్యేక వైద్యశాలకు రెఫర్ చేశారు. 145 మందికి కంటి పరీక్షలు, 15 మందికి దృష్టిలోపం ఉన్న వారికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. 41 మంది గర్భవతులు, 25 మంది వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 233 మంది మహిళలు, 2019 మంది పురుషులు పాల్గొన్నారు. ఈ శిబిరాలకు వచ్చిన ప్రతి ఒక్కరికి క్షుణ్ణంగా అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సురక్ష క్యాంపును తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీవో మేరి, జడ్పీటీసీ సోముల సుధాకర్‌రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో నిర్వహించిన జగనన్న సురక్ష క్యాంపులు ముగిసినట్లు వారు తెలిపారు. దీంతో ఈ కార్యక్రమం విజయవంతమైంది. మండలంలో అన్ని గ్రామాల్లో ఉన్న రోగులను ప్రత్యేక వైద్యులచే పరీక్షించి వారికి అవసరమైన మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సౌజన్య,డా. జబీర్, వినోద్‌కుమార్, విజయేంద్ర వర్మ, దీపా నాగవేణి, ఉప సర్పంచ్ శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆర్‌ఎంపి రాము, పంచాయతీ కార్యదర్శి వినోద్, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపిడిఓ మణిమంజిరి పేర్కొన్నారు. గురువారం మంత్రాలయం మండల పరిధిలోని వగరూరు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు బీపీ, షుగర్‌లతోపాటు వివిధ పరీక్షలు చేయించుకోవాలన్నారు. అనంతరం వైద్యాధికారులు మందులను పంపిణీ చేశారు. ప్రజలందరూ వైద్య సేవలను వినియోగించుకోవాలని ఎంపిడిఓ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరారెడ్డి, సర్పంచు లింగారెడ్డి, జయరామిరెడ్డి, మహబూబ్ బాష, వీరనాగుడు, లక్ష్మన్న, పెద్ద నాగరాజు, వైద్యాధికారులు గోవిందమ్మ, భావన, వసంతకుమారి, సురేష్, పంచాయతీ సెక్రటరీ దశరథ, వెల్ఫేర్ అసిస్టెంట్ సరస్వతీ, డిజిటల్ అసిస్టెంట్ లీలా, ఎఎన్‌ఎం స్వాతి, అంగన్‌వాడి, ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



పౌష్టికాహారం గురించి వివరిస్తున్న అధికారులు



కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

### చంద్రబాబును వెంటనే

## విడుదల చేయాలని కరపత్రాలు పంపిణీ

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుని వెంటనే విడుదల చేయాలని స్థానిక ఇందిరనగర్ నగర్ కాలనీలో పార్టీ నాయకులు,కార్యాకర్తలు బాబుతో నేను అనే కార్యాక్రమం నిర్వహించి గురవారం కర పత్రాలను పంపిణి చేశారు.టిడీపీ తాలూక ఇన్‌చార్జీ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు కాలనీలో కరపత్రాలను పంపిణి చేశారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యాక్రమంలో ఐటీడీపీ తాలూక కార్యాదర్శి హనుమంతు, నాయకులు బసప్ప,మల్లయ్య,శేకన్న,మంజు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### రాష్ట్ర కార్యవర్గసభ్యులు ప్రదీప్‌రెడ్డి



ప్రజలతో మాట్లాడుతున్న వైసీపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు ప్రదీప్‌రెడ్డి

**కౌతాళం, మేజర్‌న్యూస్ :** ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, గ్రామాల అభివృద్ధి వైసీపీ ప్రభుత్వ హయాంలోనే సాధ్యపడిందని వైసీపీ యువ నాయకులు ప్రదీప్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని బాపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు బాపురం వైసీపీ నాయకులు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైసీపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు ప్రదీప్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలతో ప్రజలందరూ సంతృప్తిగా ఉన్నారన్నారు. విద్యార్థులు, వృద్ధులు, మహిళలు, రైతులు అన్నివర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. గ్రామస్థాయిలో సచివాలయ, వలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల ఇంటి ముంగిటకే పథకాలు వచ్చేలా చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డికి, సీఎం జగన్‌మోహన్ రెడ్డికి ఓటు వేసి గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ గౌరవ మండల అధ్యక్షులు ఎస్.కె.అమరేష్, ఎంపీడీఓ సుబ్బరాజు, ఎంఈఓ-2 శోభారాణి, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, పంచాయతీ కార్యదర్శి అబ్దుల్‌వహీద్, వలంటీర్లు పాల్గొన్నారు.

# కోలాహాలంగా ఎర్రకోట జగన్మోహనుడి జన్మదినం

★ భారీగా తరలి వచ్చిన పార్టీ శ్రేణులు
★ అధిష్టానం కన్ను ఎర్రకోట కుటుంబం పైనే

**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ర్రకోట చెన్నకేశవరెడ్డి తనయుడు వైకాపా సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహనుడి జన్మదిన వేడుకలు గురువారం ఎమ్మెల్యే నివాసం ముందు కోలాహలంగా జరిగింది.. ఉదయం నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు , అధికారులు, అనధికారులు, మహిళా నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మమద్ గజ మాలను క్రేన్‌తో వేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.. నందవరం, గోనెగండ్ల, ఎమ్మిగనూరు మండలాల నాయకులు, పట్టణంలో ముఖ్య నేతలు ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎమ్మిగనూరు పట్టణ , రూరల్ సిఐలు మదుసుదన్‌రావు, మోహన్‌రెడ్డి, ఎస్ఐ మస్తాన్ వలి, పార్టీ నేతలు బుట్టారంగయ్య, కొమ్ము రాజశేఖర్, రియాజ్‌అహమ్మద్, సుదాకర్‌రెడ్డి, శివ ప్రసాద్, సయ్యద్ చాంద్, మన్సూర్‌బాషా, మున్సిపల్ చైర్మన్ కెవిస్ రఘు, నాగలదిన్నె అతావుల్లా, బుగడి ఈరన్న, సనీల్‌కుమార్, బందేనవాజ్ (గోనె గండ్ల), ముగతి వీరు పాక్షిరెడ్డి, శివారెడ్డిగౌడ, శరత్ కుమార్, తిమ్మప్ప, ప్రభాకర్, రంగారెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.



గజమాల వేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

## మహిళా సాధికారతే టిడిపి ధ్యేయం

### 30వ వార్డులో మహిళలతో రచ్చబండ కార్యక్రమం

### మాజీ ఎమ్మెల్యే గౌరుచరితరెడ్డి



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్ర అభివృద్ధితో పాటు మహిళా సాధికారత లభిస్తుందని టిడిపి పాణ్యం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. గురువారం కల్లూరు అర్బన్ 30వ వార్డులో బాబుతో నేను, మహిళలతో రచ్చబండ కార్యక్రమం, బాబు షుర్యూరిటీ-భవిష్యత్తూ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. గౌరు చరిత రెడ్డి 31వ వార్డ్ శరీన్ నగర్, ఒబయ్యా నగర్ కాలనీ లో ఇంటింటికీ తిరిగి టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ గురించి ప్రజలకు బాబుతో నేను కరపత్రాలు, మహిళలతో రచ్చబండ కార్యక్రమం లో కరపత్రాలు పంపిణీ చేసి అక్రమ అరెస్ట్ గురించి, పథకాల గురించి వివరిస్తూ ఆయనకు మద్దతుగా స%శీ%తకాల సేకరణ చేపట్టి మరియు మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జి శైలజ యాదవ్, నంద్యాల పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు కే పార్వతమ్మ, మాజీ ఎంపీపీ వాకటి మాధవి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్, వార్డ్ నాయకులు ఆదం, రామకృష్ణ, కృష్ణ, మల్లి, భాస్కర్ రెడ్డి, అర్బన్ వార్డ్ ఇంచార్జి లు కె శ్రీనివాసా రావు, జయన్న, సాయి, పవన్ కుమార్ మహిళలూ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీతోనే సంక్షేమ ఫలాలు



మిని మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్న టీడీపీ నాయకులు

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్ :** టీడీపీతోనే ప్రతి పేదవారికి సంక్షేమ ఫలాలు అందుతాయని మండల మైనార్టీ నాయకులు జాకీర్ ఖాన్, ఇస్మాయిల్, అంజద్ ఖాన్‌లు తెలిపారు. గురువారం బండిఆత్మకూరులో టీడీపీ ప్రకటించిన మిని మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. టీడీపీ ప్రభుత్వం వల్లనే ప్రతి పేదవాడు తన కాళ్ళ మీద తాను నిలబడతాడని, అవినీతి లేని పాలన టీడీపీతోనే సాధ్యమని తెలిపారు. మిని మ్యానిఫెస్టో ద్వారా మహిళలకు, విద్యార్థులకు, నిరుద్యోగులకు లబ్ది చేకూరుతుందని తెలిపారు. రోజు రోజుకు టీడీపీకి ఆదరణ పెరుగుతుందనే చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేశారని, త్వరలోనే వైసీపీకి తగిన మూల్యం ప్రజలు చెల్లిస్తారని తెలిపారు.

## అభివృద్ధికి చిరునామా నంద్యాల

– గడపగడపకు మన ప్రభుత్వంలో సీఎం నిధుల విడుదల

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు రూ.20లక్షలతో నూతన సీసీ రోడ్లను నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా, కౌన్సిలర్ సమ్మద్‌లు ప్రారంభించడం జరిగింది. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక నిధులను ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన రెండు సీసీ రోడ్లను ప్రారంభించడం ఎంతో కాలంగా ప్రజలు రోడ్ల సమస్యతో ఇబ్బంది పడుతున్నారని ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతం అలాగే అక్కడ ఇరుకుగా ఉండడంతో కాంట్రాక్టర్లు ముందుకు రాలేకపోతున్నారని వారికి ప్రజలు సహకరించడంతో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం వారి సమస్యను నెరవేర్చడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం ఏదైతే మంచి కార్యక్రమం మొదలుపెట్టారో ఆ కార్యక్రమం



సీసీ రోడ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి

ద్వారా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే విధంగా ఏర్పాటు చేయడం అదే విధంగా ప్రతి సచివాలయానికి రూ.20లక్షలు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, పట్టణ అధ్యక్షులు పడకండ్ల సుబ్రమణ్యం, జాకీర్ హుశేన్, వైసీపీ కౌన్సిలర్ కలాంబాషా, ఆరిఫ్ నాయక్, తబ్రీజ్, గోపాల్, సుధాకర్, శ్రీను అమీర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరు పట్టణంలో రోడ్లు వేయండి బాబోయ్

### రోడ్డుపై వచ్చే దుమ్ము, ధూళితో అనారోగ్యం బారిన వ్యాపారస్తులు



రోడ్డుపై నిరసన చేపడుతున్న చిరు వ్యాపారులు

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం కర్ణాటక నుండి హైదరాబాద్ కు జాతీయ రహదారి 167 ఆలూరు పట్టణం మీదుగా వెళ్లేలా రూట్ మ్యాప్ సిద్ధం చేసింది.అందులో భాగంగా గత నాలుగేళ్ళ క్రితం ప్రారంభించిన రహదారి పనులు ఇప్పటికి పూర్తి కాకపోవడంతో అసంపూర్తి రోడ్డు పనుల వల్ల చాలా ప్రమాదాలు జరిగాయి.అయినా కాంట్రాక్టర్లు నత్తనడకన పనులు చేస్తున్నారు.అయితే ఆలూరు పట్టణంలో జాతీయ రహదారి పనుల లో బాగంగా రోడ్డును వెడెల్పు చేశారే కానీ రోడ్డు వేయకుండా పనులు నిలిపివేశారు.దీంతో సుమారు పట్టణంలో 500 మీటర్లు రోడ్డుపై పోయే వాహనాల దుమ్ము,ధూళితో రోడ్డుకు ఇరువైపులా ఉండే చిరు వ్యాపారులు,రోడ్డు సైడ్ ఉండే ఇళ్లలోకి భారీగా దుమ్ము చేరడంతో చాలామంది అనారోగ్యం పాలయ్యారు.రోడ్డుకు ఇరువైపులా ఉన్న కాలనీ వాసులకు ఆస్తమా,అలర్జీతో పాటు ప్రమాదకర జబ్బులు వాటిల్లుతున్నాయని ఆవేదన చెందుతున్నారు.ప్రభుత్వం కాంట్రాక్టర్లు పై ఒత్తిడి తెచ్చి పట్టణంలో రోడ్డు పనులు పూర్తి చేయాలని ప్రజలు రోడ్డుపై ధర్నా నిర్వహించారు. అనంతరం పోలీసులు వారికి నచ్చచెప్పడంతో నిరసన విరమించుకున్నారు.కార్యక్రమంలో చిరు వ్యాపారులు రాము,మహేంద్ర,రాఘవేంద్ర,మహేష్,రామదుర్గం భీమా,షేక్ లు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

– వైసీపీ సీనియర్ నాయకుడు అమర్నాథ్‌రెడ్డి



మాట్లాడుతున్న అమర్నాథ్‌రెడ్డి

**తుగ్గలి, మేజర్‌న్యూస్:**(రాష్ట్రంలోని ప్రజలందరికీ ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించడమే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని వైసీపీ సీనియర్ నాయకుడు, సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ కడమకుంట్ల అమర్నాథ్‌రెడ్డి అన్నారు. గురువారం కడమకుంట్ల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీటీసీ ఆవుల ఆదిలక్ష్మి ప్రారంభించారు. అనంతరం తహసీల్దార్ రవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అమర్నాథ్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రజలు వైద్యం కోసం పట్టణాలకు వెళ్లేవారని, అయితే ప్రస్తుతం ప్రజల ఇంటి వద్దకే ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే శ్రీదేవమ్మ సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ హనుమంతరెడ్డి, లూలానాయక్, వైసీపీ నాయకులు సంజీవరెడ్డి, రమేష్, అల్లాబకాష్, చిరంజీవి, బాబునాయక్, బొజ్జసాహెబ్, మాజీ ఎంపీటీసీ రామాంజనేయులు, వైద్యాధికారిణి డాక్టర్ ప్రతిమ, పంచాయతీ కార్యదర్శిగోపాల్, వీఆర్వో కిరణ్, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## మార్టిన్‌లూథర్ కింగ్ చిత్రాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించాలి



హీరో సంపూర్ణేష్‌బాబును సన్మానిస్తున్న దృశ్యం

**కర్నూలు సిటీ, మేజర్‌న్యూస్:** ఓటు హక్కుకు ఉండే ప్రాధాన్యతను తెలియజేసే మార్టిన్‌లూథర్ కింగ్ చిత్రాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించాలని తెలుగు షార్ట్ ఫిలిం అసోసియేషన్ ఉపాధ్యక్షుడు లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. పూజా కొల్లూరు దర్శకత్వంలో ఎస్.శశి కాంత్, చక్రవర్తి, రామచంద్రలు ప్రొడ్యూసర్లుగా, నటుడు వెంకటేష్ మహా కో-ప్రొడ్యూసర్‌గా ప్రముఖ కామెడీ నటుడు సంపూర్ణేష్‌బాబు హీరోగా ఈ నెల 27న తెరపైకి రానున్న సందేశ్మాతక చిత్రం మార్టిన్‌లూథర్ కింగ్ చిత్రం జ్యోతిమాల్ ఐనాక్స్‌లో గురువారం ప్రీమియర్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హీరో సంపూర్ణేష్‌బాబు, డైరెక్టర్ పూజా కొల్లూరు రావడంతో వారిని తెలుగు షార్ట్ ఫిలితం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ చిత్రాన్ని ప్రజలు ఆదరంచాలన్నారు. ఈ చిత్రం ప్రతి ఒక్కరిని ఆలోచింపజేసి చైతాన్యాన్ని కలిగిస్తుందన్నారు.

## ముగిసిన వేలం పాటలు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు తాలూకా పోలీసుస్టేషన్‌లో గురువారం వాహనాల వేలం పాటలు నిర్వహించారు. అక్రమంగా మద్యం తరలిస్తూ పట్టుబడిన బైక్‌లు, లారీలు, ఆటోలకు డీఎస్పీ విజయశేఖర్, తాలూకా సీఐ శ్రీరామ్ ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించారు. మొత్తం 62వాహనాలకు వేలం పాటలు నిర్వహించగా 29 వాహనాలు వేలం పాటలో పాటదారులు కొనుగోలు చేశారు. వీటి ద్వారా రూ.15,19,860లు ఆదాయం వచ్చినట్లు తాలూకా సీఐ తెలిపారు. మిగతా వాహనాలకు తిరిగి వేలం పాటలు నిర్వహిస్తామన్నారు.

# పత్తిపంట 'పశువుల' పాలు

**పెద్దకడుబూరు, మేజర్‌న్యూస్ :** ఈ చిత్రం చూడండి .. అన్నదాత అనావృష్టితో అపార నష్టం సంభవించి విలవిలలాడుతున్నాడో అద్దం పడుతుంది.. ఏపుగా పెరిగిన పంట కళ్లముందే పశువుల పాలు చేసి, పెట్టిన పెట్టుబడులు రాక ఆందోళన చెందుతున్నాడో కళ్లకు కట్టినట్టు జిల్లాలో కరువు ఏర్పడింది అనేదానికి ఇదో నిదర్శనంగా మారింది.. పెద్దకడుబూరు మండలం, రాగిమానుదొడ్డి, గంగులపాడు గ్రామాలకు సమీపంలో ఓ రైతు తనకున్న రెండెకరాల పొలంలో ఖరీఫ్ సాగులో భాగంగా పత్తి పంటను సాగు చేసుకున్నారు. మొక్క అయితే ఏపుగా పెరిగింది. చెట్టుకు చీడపీడితతో, నకిలీ విత్తనాలో తెలియదు గాని మొత్తానికి వేలల్లో నష్టం కలిగించింది. మండలంలో పత్తి పంట అంతా ఈఏడాది రైతులను ముంచివేయడంతో రబీ సాగుకు సన్నదం అవుతున్నా సకాలంలో వర్షాలు రాక పోవడంతో రబీ సాగేదెలా అన్నది రైతును వేధిస్తున్న సమస్య. పత్తి పంట పోయినా మరో పంటతో అయినా గట్టెక్కుదాం అనుకుంటే వరుణ కరుణ కోసం ఎదురు చూపులు తప్పడం లేదు. దిగువ కాలువకు సైతం అక్రమ ఆయకట్టుతో చేరాల్సిన నీరు దిగువకు రాక మరింత ఇబ్బంది కలుగుతుంది. ఇటు సాగు నీరు అందక, అటు వర్షాలు లేక పెట్టిన పెట్టుబడులు రాక కరువు నేలపై కర్షకుని వ్యధ వర్ణనాతీతంగా ఉంది.



పశువులు, గొర్రెలు మేతగా పత్తిపంట

సూర్య

శుక్రవారం 13 । అక్టోబరు 2023

## శ్రీశైలం దసరా మహోత్సవాలకు కర్నూల్ జిల్లా అధికారులకు ఆహ్వానం

**-ఈవో ఆదేశాల మేరకు పలువురికి ఆహ్వాన పత్రికను అందజేసిన ఏఈఓ మోహన్**



జిల్లా కలెక్టర్కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఏఈఓ మోహన్

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల క్షేత్రంలో ఈనెల 15 నుండి 24తేదీ వరకు దసరా మహోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు ఆదేశాల మేరకు గురువారం సహాయ కార్యనిర్వహణాధికారి ఐ.ఎన్.వి.మోహన్ తదితరులు కర్నూలు జిల్లాలో పలువురు అధికారులను కలిసి దసరా మహోత్సవాలకు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందజేశారు. కర్నూలు జిల్లా కలెక్టర్ జి.సృజన, కర్నూలు జిల్లా న్యాయమూర్తి ఎన్.శ్రీనివాసరావు,కర్నూలురేంజ్ డిఐజి ఎస్.సెంథిల్ కుమార్,కర్నూలు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జి.కృష్ణకాంత్,ఆత్మకూరు జూనియర్ సివిల్ జడ్జి తేజసాయి, ఆత్మకూరు డిఎస్పీ శ్రీనివాసరావు వార్లను కలిసి ఉత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా వారికి వేద ఆశీర్వచనంతో శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు.

## ఎస్సీ, ఎస్టీ కేసులో వ్యక్తికి 10 ఏళ్ళ జైలు

**★ పెళ్లి చేసుకొని మోసం.. ఆత్మహత్యకు పాల్పడ్డ మహిళ ★ ఏడేళ్ల తర్వాత తీర్పు**



శిక్ష పడిన గొల్ల రాజు

**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** దళిత మహిళను ప్రేమించి పెళ్లి చేసుకుని మోసం చెయ్యడంతో వివాహిత 2016 ఏడాదిలో ఆత్మహత్యకు పాల్పడింది కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు పోలీసులు .. నాటినుండి ఏడేళ్లుగా జైలు శిక్ష విదించారు. కర్నూలు స్పెషల్ ఎస్సి, ఎస్టీ కోర్టు న్యాయమూర్తి గురువారం తీర్పునిచ్చారు. వివరాల్లోకి పోతే ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన గొల్ల రాజు పట్టణంలోని మాల మీనాక్షి అనే మహిళను 2015లో వివాహం చేసుకున్నారు. మీనాక్షి అంగవైకల్యం ఉన్నా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతుండేది.. అయితే ఏడాది తర్వాత అమెను వేదించడంలో ఆత్మహత్యకు పాల్పడింది.. మీనాక్షి సోదరుడు వెంకటేశ్వర్లు ఇచ్చిన పిర్యాదు మేరకు సెక్షన్ 304 .బి, ఆర్‌డబ్ల్యూ 34, సెక్షన్ 3(1) కింద ఎస్సి ఎస్టీ కేసు నమోదు అయ్యింది. ఈనేపద్యంలో కొనసాగుతున్న కేసు ఎట్టకేలకు న్యాయమూర్తి పాండురంగారెడ్డి, 10 ఏళ్లు జైలు విదించినట్టు పిపి స్వాములు ద్వార సమాచారం ఎమ్మిగనూరు కోర్టు కానిస్టేబుల్ రామాంజినేయులు వెల్లడించారు.

## జొహరాపురం ప్రజల సమస్యలు తీరుస్తా.. టి.జి భరత్



ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటున్న టీజీ.భరత్

**కర్నూలు, మేజర్ న్యూస్ :** జొహరాపురంలో నెలకొన్న సమస్యలన్నింటినీ తాను పరిష్కరిస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. తనను ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు ఇబ్బందులు లేకుండా పరిపాలన సాగిస్తానని హామీ ఇచ్చారు. గురువారం జొహరాపురంలో బాబుష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన ప్రజలతో మాట్లాడుతూ కర్నూలు నగరం అభివృద్ధి చెందాలంటే తననుగెలిపించాలని కోరారు. తాను గెలిచిన తర్వాత కర్నూలుకు పరిశ్రమలు తీసుకొచ్చి ఇక్కడి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఒక్క కంపెనీ వచ్చినా వేలాది మందికి ఉపాధి అవకాశాలు దొరుకుతాయన్నారు. ప్రజలు ఆలోచించాలని కోరారు. తనను ఎమ్మెల్యేగా చేసుకొని తన పనితీరు చూడాలని కోరుతున్నట్లు చెప్పారు. ఇక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకునే బాధ్యత తనదని టిజి భరత్ భరోసా ఇచ్చారు. కర్నూలు నగరంలోని ప్రజలు మురుగు కాలువల సమస్యతో పాటు, త్రాగునీటి కష్టాలు, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, వైర్లతో పాటు కనీస మౌలిక సదుపాయాలు లేక పడుతున్న ఇబ్బందులు తాను చూశానన్నారు. తాను గెలిచిన వెంటనే వీటన్నింటినీ పరిష్కరిస్తానని చెప్పారు. ఐదేళ్లకోసారి వచ్చే ఓటు హక్కును ప్రజలు సరైన విధంగా ఉపయోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలు ఇళ్ల పట్టాల సమస్యలు, పింఛన్ల సమస్యలు, మురుగు కాల్వల సమస్యలు ఆయనకు చెప్పుకొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మోహన్, మాధవస్వామి, శ్రీనివాసులు, శాంతన్న, బలస్వామి, వెంకటయ్య, తిమ్మోజి, వెంకటేష్ గౌడ్, శ్రీనివాసులు గౌడ్, శాంతమ్మ, చిట్టెమ్మ, ఎల్ల గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజులుగా తెరుచుకోని సచివాలయం-3

**– కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ**

**కౌతాళం, మేజర్‌న్యూస్ :** మాదే కార్యాలయం, మా ఇష్టం వచ్చిన సమయానికి మేము వెళ్తాం, మమ్మల్ని ఎవరేం చేయలేరు అనేవిధంగా సచివాలయ సిబ్బంది వ్యవహరిస్తున్నారు. కౌతాళం సచివాలయం-3 సిబ్బంది సచివాలయాన్ని రెండు రోజులుగా తెరవడం లేదు. గత రెండు రోజుల నుంచి తలుపులు మూసిన సచివాలయం దర్శనమిస్తుంది. ఆ వార్డులోని ప్రజలు ఏ పని జరగాలన్నా సచివాలయం కార్యాలయానికి ప్రజలు వెళ్తుంటారు. కానీ అందులో ఉన్న ఉద్యోగి కార్యాలయానికి రాకపోవడంతో వచ్చిన ప్రజలు ముక్కు మీద వేలు వేసుకుంటుఆన్నరు. అవసరం నిమిత్తం సచివాలయానికి వచ్చిన ప్రజలు మూసిన తలుపులు చూసి ముక్కు మీద వేలు వేసుకుంటున్నారు. సచివాలయ అధికారులు సమయపాలన పాటించడం లేదంటూ వారి తీరుపై మండిపడుతున్నారు. సచివాలయ అధికారులపై పై అధికారులు పర్యవేక్షణ కొరవడింది. దీంతో సచివాలయ సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయంపైసచివాలయం-3లో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసు రాజేశ్వరిని వివరణ కోరగా అక్కడ పనిచేస్తున్న సహ ఉద్యోగులు ఇటీవల బదిలీపై వెళ్లడంతో అక్కడ మహిళా పోలీసు మాత్రమే విధులు నిర్వహిస్తూ డిజిటల్ అసి స్టెంట్ వెల్ఫేర్ అసిస్టెంట్ ఇన్‌చార్జి తీసుకొని విధులు నిర్వహిస్తున్నారని వివరణ ఇచ్చారు. అక్కడ వేరే ఉద్యోగులు లేనందు వల్ల కార్యాలయం తీయలేదని సమాధానం చెప్పారు.



మూతబడిన కౌతాళంలోని సచివాలయం-3

ఈ నెల **14, 15**వతేదీల్లో

## ఎస్ఐ మెయిన్ ఫైనల్ రాత పరీక్షలు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** ఈ నెల 14, 15వతేదీల్లో ఎస్ఐ మెయిన్ ఫైనల్ రాత పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని కర్నూలు రేంజ్ డీఐజీ సెంథిల్ కుమార్, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ అన్నారు. గురువారం కర్నూలు రేంజ్ డీఐజీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండురోజులపాటు జరిగే పరీక్షల్లో నాలుగు పేపర్లు ఉంటాయన్నారు. అక్టోబర్ 14వతేదీ ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంటకు పేపర్-1, మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు పేపర్-2, అక్టోబర్ 15 ఉదయం ఉదయం 10గటల నుంచి మధ్యాహ్నం 1గంటకు పేపర్-3, మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు పేపర్-4 పరీక్ష జరుగుతుందన్నారు. పరీక్షల నిర్వహణకు నగరంలో మొత్తం 14పరీక్షల కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్ష కేంద్రాల్లో మొత్తం 8,521మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తారన్నారు. దళారుల మోసపూరిత మాటలు, ఉద్యోగాలు ఇప్పిస్తామని గాని చెప్పే మాటలు నమ్మి వారికి డబ్బులు ఇచ్చి నష్టపోవద్దన్నారు. పోలీసు నియామక ప్రక్రియ రాత పరీక్షలు డీఎస్పీ స్థాయిలో అధికారుల పర్యవేక్షణలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరుగుతాయన్నారు. వదంతులు, పుకార్లు నమ్మవద్దన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్‌టికెట్, ఆధార్ వంటి గుర్తింపు మాత్రమే తీసుకరావాలన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులు, వాచ్‌లు తీసుకురాకూడదన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే అభ్యర్థులు ముందురోజే ఎగ్జామ్ సెంటర్ల ప్రాంతాలకు చేరుకోవాలన్నారు. పరీక్ష కేంద్రానికి ఒక గంట వదదే రావాలన్నారు. ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయని, అభ్యర్థులు ఎలాంటి ప్రలోభాలకు గురి కావద్దన్నారు. ఈ కార్యక్రమంలో సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణకాంత్‌పటేల్, కర్నూలు జి.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల అడిషనల్ రీజినల్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ సతీష్‌కుమార్, ప్రొఫెసర్ జోహార్, బయోమెట్రిక్, ఫింగర్ ప్రింట్ సిబ్బంది పాల్గొన్నారు. ముఖ్య గమనిక.. ఎస్సై మేయిన్స్ పరీక్ష రాయడానికి వచ్చే ఎస్సై అభ్యర్థులు కచ్చితంగా ఇటీవల తీసుకున్న 2 పాస్‌పోర్టు సైజ్ కలర్ ఫోటోలు తీసుకొని రావలేను.



# జగనన్న మహిళల మార్ట్‌తో ఆర్థిక స్వావలంబన

- నాణ్యమైన వస్తువులు సరసమైన ధరలకే పొందుతున్న జనం
- తక్కువ ధరకే నిత్యావసర సరుకుల మహిళా మార్ట్
- ఒక్కరోజే లక్షరూపాయల బిజినెస్‌తో జగనన్న మహిళా మార్ట్‌లు
- జిల్లాలో రెండు మార్ట్‌లు ఏర్పాటు
- త్వరలో మూడవ మార్ట్ ఏర్పాటు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక సాధికారత దిశగా ప్రభుత్వం వేస్తున్న అడుగులు సత్ఫలితాలుస్తున్నాయి. మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రారంభించిన జగనన్న మహిళా మార్ట్‌లు విజయవంతంగా నడుస్తున్నాయి. మహిళ షేర్ హోల్డర్‌గా వారి ఆధ్వర్యంలోనే ఈ మార్ట్‌లను నిర్వహిస్తున్నారవీటిని ప్రత్యేక సొసైటీ ద్వారా పర్యవేక్షిస్తూ ఉండటంతో వ్యాపారం పారదర్శకంగా సాగుతోంది. బహిరంగ మార్కెట్ కంటే తక్కువ ధరకే నాణ్యమైన నిత్యావసర వస్తువులు విక్రయిస్తుండటంతో మహిళా మార్ట్‌లను ప్రజలు ఆదరిస్తున్నారు. కర్నూలు నగరంలో 9,768 మహిళా స్వయం సహాయక సంఘాలున్నాయి. వీటిలో 97,680మంది సభ్యులున్నారు. వీటిలో 3,333స్వయం సహాయక సంఘాల్లోని 33,334మంది సభ్యులు కర్నూలు నగరంలోని సీక్యాంపులో జగనన్న మహిళా మార్ట్ ఏర్పాటు చేసుకున్నారు. అన్ని నియోజకవర్గాల్లో మహిళా మార్ట్‌లను ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. మార్ట్ ఏర్పాటు చేసే ప్రాంతాల్లోని సంఘాల్లో ఉన్న సభ్యుల నుంచి ఉత్సాహవంతులైన ముగ్గురిని బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా ఎన్నుకున్నారు. ఈ సంవత్సరం జూన్ 20వతేదీ కర్నూలు నగర పరిధిలో 3,333స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యంతో రూ.50లక్షల పెట్టుబడితో మహిళా మార్ట్‌ను ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. ఈ మార్ట్‌లో డ్వాక్రా ఉత్పత్తులపపాటు బయట వస్తువులు కూడా బహిరంగ మార్కెట్ కంటే తక్కువ ధరకే బ్రాండెడ్ సరుకులు, నాణ్యమైన నిత్యావసర వస్తువులు విక్రయిస్తున్నారు. తాజా ఉత్పత్తులకు ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నారు. రైతుకలు గిట్టుబాటు ధర దక్కేలా చూస్తున్నారు. మహిళలకు అవసరమైన అన్ని రకాల వస్తువులు సరసమైన ధరకే అందిస్తున్నారు. ఈ నెల 6వతేదీ నాటికి ఈ మార్ట్ దాదాపు మూడు నెలలు పనిచేయగా రోజుకు సగటున రూ.లక్షకుపైగా విక్రయాలు జరిగాయి. ఇప్పటి వరకు రూ.74, 15,263మేర వ్యాపారం లభించింది. ఫలితంగా పొదుపు మహిళలకు ప్రయోజనం చేకూరుతుంది. జిల్లాలో రెండు మార్ట్‌లు ఏర్పాటు అయ్యాయి. త్వరలో మూడో మార్ట్ ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.



కొనుగోలు చేస్తున్న మహిళలు




నగరంలోని సిక్యాంపులో ఏర్పాటు చేసిన జగనన్న మహిళా మార్ట్

**ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాం..కిరణ్మయి, జగనన్న మహిళామార్ట్ ప్రెసిడెంట్ :** నా పేరు కిరణ్మయి. మేం కర్నూలు గ్రామైక్య సంఘంలోని గ్రూపు మహిళలందరం ఇక్కడ రూ.150సభ్యత్వం వాటా ధనం కట్టాం. మేమందరం ఇష్టం కట్టాం. సంఘం సభ్యులందరం కలిసి ఈ మార్ట్‌ను పెట్టుకున్నాం. నాణ్యమైన సరుకులు సరసమైన ధరకు మాకు అందుబాటులో ఉన్నాయి. మహిళ చేయూతన తరపున ఉన్నత అధికారులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాం.



కిరణ్మయి



కవిత

**మార్ట్‌లో ప్రతిరోజూ రూ.లక్ష వ్యాపారం జరుగుతోంది.. వై.కవిత, జగనన్న మహిళా మార్ట్ వైస్ ప్రెసిడెంట్ :** కర్నూలు నగరంలో 3,333మహిళా స్వయం సహాయక సంఘం సభ్యులు 33,334 మంది కలిసి మహిళా మార్ట్‌ను ఏర్పాటు చేసుకున్నాం. మార్ట్‌తో ప్రతిరోజూ రూ.లక్షకుపైగా వ్యాపారం జరుగుతోంది. ఈ అవకాశం కల్పించిన అధికారులందరికీ ప్రత్యేక ధన్యావాదాలు.